జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 124 | హైదరాబాద్, ఫిబ్రవరి 21 ఆదివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# సహకార సమాఖ్యను బలోపేతం చేద్దాం

## నీతి ఆయోగ్ ఆరవ పాలక మండలి సమావేశంలో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 08, ప్రజాపాలన :భారతదేశ అభివృద్ధి మూలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుపై ఆధారపడి ఉన్నట్లు ప్రధాని మోదీ అన్నారు. కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాలు కలిసి పనిచేస్తేనే.. సహకార సమాఖ్య మరింత అర్థవంతంగా ఉంటుందని ఆయన అన్నారు. ఇవాళ నీతి ఆయోగ్ ఆరవ పాలక మండలి సమావేశంలో పాల్గొన్న మోదీ.. వీడియోకాన్ఫరెన్స్ ద్వారా పలు రాష్ట్రాల సీఎంలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పోటీ తత్వాన్ని, సహకార సమాఖ్య విధానాన్ని రాష్ట్రాల మధ్యే కాకుండా.. జిల్లా స్థాయిల్లోనూ బలోపేతం చేయాలని ప్రధాని అన్నారు. కోవిడ్ వేళ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలా పనిచేశాయో చూశామని, ఈ విధానంలో దేశం సక్సెస్ అయ్యిందని, ప్రపంచం కూడా మనల్ని గుర్తించిందన్నారు. దేశ స్వాతంత్ర్యానికి 75 ఏళ్లు నిండాయని, నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశం ఈ సందర్భంగా మరింత ప్రాముఖ్యత సంతరించుకున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. గత కొన్ని ఏండ్ల నుంచి ఉచితంగా బ్యాంకు అకౌంట్లు కల్పిస్తున్నామని, వ్యాక్సినేషన్ ప్రక్రియ పెరిగిందని, ఆరోగ్య సదుపాయాలు కూడా పెరిగాయన్నారు. పేదల కోసం ఉచిత విద్యుత్తు కనెక్షన్లు, ఫ్రీ గ్యాస్ కనెక్షన్లు ఇస్తున్నామన్నారు. ఈ సదుపాయాలు పేదల జీవితాల్లో పెను మార్పులు తీసుకువచ్చినట్లు ప్రధాని వెల్లడించారు.



పూలే, అంబేద్కర్, బుద్దుడు చిత్రపటానికి పూలమాల వేస్తున్న మాస్టర్ కీ ఛానెల్ ఎండీ జెబి.రాజు

# బీసీలే మా పెద్దన్నలు..!

- ఏడు కులాలు ఏకమైనా చాలు రాజ్యాధికారం సాధించొచ్చు.
- బీసీలు ఈ దేశాన్ని పాలించాలన్నదే పూలే అంబేద్కర్ రాజ్యాధికారసమితి అభిమతం.
- 26న తెలంగాణ బహుజన మాక్ అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే బిల్లులపై సుదీర్ఘంగా చర్చించిన బహుజన క్యాబినెట్





హైదరాబాద్ (ప్రజాపాలన) : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి స్నేహా సంస్థలు, అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్ సంయుక్తంగా ఫిబ్రవరి 26న నిర్వహించబోతున్న తెలంగాణ మాక్ అసెంబ్లీకి సమాయత్తంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నాయకులు బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెండు రోజుల పాటు సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో ముందుగా పూలే, అంబేద్కర్, బుద్దుడు చిత్రపటానికి పూల మాల వేసి సభను ప్రారంభించారు. 26న జరగబోయే తెలంగాణ మాక్ అసెంబ్లీ ఎజెండాపై చర్చించి మాక్ అసెంబ్లీలో ప్రవేశ పెట్టాల్సిన బిల్లులపై తుదినిర్ణయం తీసుకోనున్నారు. ఈ రోజు మొదటి రోజు సమావేశం పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి జాతీయ కన్వీనర్ మరియు స్నేహా సంస్థల చైర్మన్ కటికల శివ భాగ్యారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మాక్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి, మంత్రులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న బహుజన నాయకులతో తెలంగాణ బహుజన మాక్ అసెంబ్లీ కేబినెట్‌ను ఎన్నుకున్నారు. మంత్రులకు వారి వారి శాఖలు కేటాయిస్తూ,మాక్ అసెంబ్లీలో వారు మిగతా 2లో...

## అక్రమ అరెస్ట్లలపై ఆగ్రహం..

### కేసీఆర్‌కు బండి సంజయ్ కౌంటర



హైదరాబాద్,ఫిబ్రవరి 20, ప్రజాపాలన : సీఎం ఆదేశాలతోనే బీజేపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. గుర్రంపోడు తండా ఘటనలో బీజేపీ నేతలు, కార్యకర్తలపై పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని ఆయన ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గుర్రంపోడు తండా భూములు గిరిజనులవేనని హైకోర్టు చెప్పిందన్నారు. భూములు కబ్జా చేసిన నేతలు గిరిజనులను కొట్టించారని మండిపడ్డారు. మిగతా 2లో..

## పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర కోశాధికారిగా గురజాల శ్రీనివాసరావు



విజయవాడ(ప్రజాపాలన):పూలే అంబేద్కర్ రాజ్యాధికారసమితి రాష్ట్ర కోశాధికారిగా గురజాల శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన వేదిక భవనంలో జరిగిన రాష్ట్ర నిర్మాణ సదస్సులో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పూలే అంబేద్కర్ రాజ్యాధికారసమితి జాతీయ య కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు తెలిపారు. గత ముప్పై మూడు సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ గురజాల శ్రీనివాసరావు విరివిగా బహుజన సేవా కార్యక్రమాలలో పాల్గొనేవారు. స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ ఆశయాలతో నిర్వహిస్తున్న స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్ లో సభ్యులుగా చేరి పూలే అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ , అంబేద్కర్ టీవీ ఛానల్లో బాపట్ల నియోజకవర్గ కన్వీనర్ గా ఉన్నారు .అంబేద్కర్ టీవీ ఛానెల్ గుంటూరు కృష్ణా జిల్లా జోనల్ ఇంచార్జ్ గా కూడా కొనసాగుతున్నారు.

## టీఆర్ఎస్ పాలనపై చర్చించాం: షర్మిల



హైదరాబాద్,ఫిబ్రవరి 20, ప్రజాపాలన : రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల అభిమానులతో షర్మిల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "తెలంగాణలో రాజన్న రాజ్యం తేవాలన్నదే నా ఆకాంక్ష. స్థానిక సమస్యలు, టీఆర్ఎస్ పాలనపై చర్చించాం. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా వైఎస్సార్ సేవ చేశారు. తెలుగు ప్రజలు అందరినీ వైఎస్సార్ ప్రేమించారు. రైతు రాజు కావాలని, పేదవాడు లక్షాధికారి కావాలనుకున్నారు. పేద విద్యార్థి ఉచితంగా పెద్దచదువులు చదువుకోవాలని వైఎస్ ఆశించారు. మిగతా 2లో..



## కోటి వృక్షార్చనలో నాటిన మొక్కలను సంరక్షించాలి:ఎర్రబెల్లి

హైదరాబాద్,ఫిబ్రవరి 20, ప్రజాపాలన : సీఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా నాటిన కోటి వృక్షార్చన మొక్కలను సంరక్షించాలి. అవి పెరిగే, మన గలిగే విధంగా అన్ని చర్యలూ తీసుకోవాలి. స్థానిక ప్రజాప్రతినిధులు అంతా ఇందుకనుగునంగా పని చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు అధికారులు, ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా పనుల పై మంత్రి, హైదరాబాద్ లోని తన క్యాంప్ కార్యాలయం, మంత్రుల నివాసంలో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ రఘునందన్ రావు లతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సదర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, సీఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా, ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఛాలెంజ్ కోటి వృక్షార్చాన లో భాగంగా నాటిన మొక్కలన్నింటిని సంరక్షించే బాధ్యతను, సర్పంచులు, ఉప సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ఎంపీపీ లు, జెడ్పీటీసీ లు, జెడ్పీ చైర్మన్లు తీసుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన హరితహారానికి తోడుగా ఈ మొక్కలు పెరగాలన్నరు. తద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని మంత్రి కోరారు. ఇదే తరహాలో ప్రగతిలో ఉన్న పనులన్నీ వేగంగా పూర్తి కావాలని ఆదేశించారు.సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా,

## ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో చేప పిల్లల ఉత్పత్తి: మంత్రి తలసాని



హైదరాబాద్,ఫిబ్రవరి 20, ప్రజాపాలన : రాష్ట్రంలో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ప్రైవేటు వ్యక్తులు ముందుకొస్తే ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూతను అందిస్తుందని పశుసంవర్ధక, మత్స్య శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్అన్నారు. చేపట్టిన ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమంతో రాష్ట్రంలో మత్స్య సంపద పెద్ద ఎత్తున పెరిగిందని, వీటిని విక్రయించుకొని మత్స్యకారులు జీవనం సాగిస్తూ ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. మత్స్య శాఖ కార్యక్రమాలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు చేపలను నాణ్యతతో పరిశుభ్రమైన వాతావరణంలో అందించేందుకు, మత్స్యకారులు గిట్టుబాటు ధరకు చేపలను విక్రయించు కోవడానికి రిటైల్ ఔట్ లెట్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మత్స్య ఫెడరేషన్ ను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. మత్స్యకారుల నుండి ఫెడరేషన్ ద్వారా చేపలను కొనుగోలు చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని అన్నారు. అంతేకాకుండా మత్స్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో హోల్ సేల్ చేపల మార్కెట్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని గుర్తించాలని చెప్పారు. వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసే రిటైల్ ఔట్ లెట్ లకు ఫెడరేషన్ ద్వారా చేపలను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మత్స్య సంపద ఉత్పత్తిని పెంచడానికి, ప్రాసెసింగ్ కు నూతన టెక్నాలజీని వినియోగించాలని సూచించారు. జీహెచ్ఎంసి పరిధిలో మొబైల్ ఫిష్ ఔట్ లెట్ లను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించినదని, ప్రస్తుతం ఎంఎల్సి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నదని, కోడ్ ముగిసిన అనంతరం మొబైల్ ఫిష్ ఔట్ లెట్ లను లబ్దిదారులకు అందజేయనున్నట్లు మంత్రి వివరించారు.



# అధికారులు మామూలుగా తీసుకున్నారు

## – యధేచ్ఛగా కొనసాగుతున్న అక్రమ కట్టడం

ప్రజాపాలన – ఫిబ్రవరి 20, క్యాతన్ పెల్లి: క్యాతన్ పెల్లి మున్సిపల్ పరిదిలోని ఒకటో వార్డులో కటిక దుకాణాల సమీపాన గత వారం క్రితం అధికారులు నిలిపివేసిన అక్రమ కట్టడాన్ని తిరిగి ప్రారంభించారు.



కబ్జాపై మాట్లాడుతున్న సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్

ఏజెన్సీ యజమాని అధికారుల మాటలను పెడచెవిన పెట్టి కబ్జాకు పాల్పడడం కాలనీవాసుల్లో, పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. దీంతో అధికారులు మామూలుగా తీసుకుని సహాకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదీలా ఉంటే అధికారులకు డబ్బులు ఇచ్చి నిర్మాణం తిరిగి చేపట్టానని కబ్జాకు పాల్పడుతున్నా వ్యక్తి బహిరంగంగానే పేర్కొనడం అధికారుల పై వస్తున్న అవినీతి ఆరోవణలకు బలం చేకూరుస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

అక్రమ కట్టడాలు అడ్డుకోవాలి.

క్యాతన్ పెల్లి మున్సిపల్ పరిదిలోని ఒకటో వార్డులో కటిక దుకాణాల సమీపాన ప్రభుత్వ స్థలం కబ్జా చేసి చేపడుతున్న అక్రమ కట్టడాన్ని వెంటనే ఆపేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తక్షణమే మందమర్రి తహాశీల్దార్ స్పందించి ప్రభుత్వ అస్థిని కాపాడాలని కోరారు. గతంలో సైతం ఈ విషయం తాహాశీల్దార్ దృష్టికి


కాలనీవాసి ఆవుల రమేష్


కొనసాగుతున్న అక్రమ కట్టడం

తీసుకువచ్చానని అయిన పేర్కొన్నారు. స్థానిక అధికారులు స్పందించకుంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లతానని హెచ్చరించారు.

40 సంవత్సరాల నుండి ఖాళీగా ఉంది.

ఒకటో వార్డులో కటిక దుకాణాల సమీపాన గల ప్రభుత్వ స్థలం 40సంవత్సరాలు గా ఖాళీ స్థలం గా ఉందని ఆ కాలనీ వాసులు ఆవుల రమేష్ పేర్కొన్నారు. బీరెల్లి నర్సయ్య అనే వ్యక్తి భూమిని కబ్జా చేసి థమ్సప్ గోదాం ఏర్పాటు కోసం ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయడం పట్ల అధికారులు చర్య తీసుకోకపోవడం ఆశ్చర్యంగా ఉందని ఆయన పేర్కొన్నారు. వెంటనే అధికారులు స్పందించి కబ్జాదారుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సూర్యదేవర వెంకట నారాయణ పార్థివదేహానికి నివాళులర్పించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాధం




ప్రజా పాలన ఫిబ్రవరి 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు సూపరిచుతులైన సుప్రసిద్ధ విద్యావేత్త ఖమ్మం గురుదక్షిణ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు గౌరవనీయులు శ్రీ సూర్యదేవర వెంకట నారాయణ(యెస్ వి నారాయణ గారు)పార్థివ దేహానికి నివాళులు అర్పించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం. వారి మృతిపట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తపరచి జోహార్లుసమర్పించి నేడు ఖమ్మం గురుదక్షిణ ఫౌండేషన్ ప్రాంగణంలో జరిగిన అంతిమ దర్శన కార్యక్రమంలో మాట్లాడారు %ంతీ%ఉపాధ్యాయుడిగా ఉపాధ్యాయసంఘ్ నేతగా సేవలందించారు వారిసమకాలీన సమస్యలపై స్పందించేవారు అభ్యుదయ వామపక్ష భావాలు కలిగి నిత్య చైతన్యమూర్తిగావుండి అందరిని ప్రభావితం చేసేవారు అందమైన రూపం అనర్గళమైన వాకథాటి ప్రసంగాలతో అలరించేవారు మధిర మండలం అల్లినగరం గ్రామంలో వారి బాల్యం గడిపారు వారి బహుముఖ సేవలను కొనియాడారు వారిబాటలోనే నడుస్తున్న వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం తరపున వ్యక్తిగతంగాను ప్రగాఢ సంతాప సానుభూతిని ప్రకటించారు.








# బీసీలే మా పెద్దన్నలు..!

(మొదటిపేజీ తరువాయి)

ప్రవేశపెట్టాల్సిన బిల్లులపై చర్చలు జరిపారు. 26న జరగబోయే మాక్ అసెంబ్లీలో ముఖ్యమంత్రిగా బహుజన నాయకుడు డాక్టర్ తాటికొండ వెంకట రాజయ్య ప్రాతినిధ్యం వహించ బోతున్నారు. ఈ సమావేశంలో రిప్రజెంటేటివ్ మంత్రులకు శాఖలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా మాక్ అసెంబ్లీలో రిప్రజెంటేటివ్ మంత్రులు తమ శాఖలలో ఏ ఏ బిల్లులను ప్రతిపాదించబోతున్నారో ఈ సమావేశంలో వెల్లడించారు. ఆరేపల్లి రాజేందర్ రిప్రజెంటేటివ్ హెూమ్ మినిస్టర్ మాట్లాడుతూ... మాక్ అసెంబ్లీలో తాను ముఖ్యంగా మూడు బిల్లులను ప్రతిపాదించబో తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మహిళల కొరకు ప్రత్యేకంగా మహిళాడి జిపి ఏర్పాటు చేస్తామని, పోలీసు శాఖలో 50 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించేలా,ప్రత్యేక పోలీసు చట్టం అమలయ్యేలా తన బిల్లులు ఉంటాయన్నారు. నిశాంత్, రిప్రజెంటేటివ్ సినిమాటోగ్రఫీ మినిస్టర్ మాట్లాడుతూ సినిమాటో గ్రఫీ మంత్రిగా తాను 100 ఎకరాల ప్రభుత్వ స్థలంలో సినిమా స్టూడియోని ప్రభుత్వమే నిర్మించేలా,సినీ పరిశ్రమలో పనిచేసే ప్రతీ కార్మికుడికి ఆరోగ్య భద్రత, ఆర్థిక భరోసా అందేలా బిల్లులు ప్రవేశ పెట్టబోతున్నట్లు తెలిపారు. డాక్టర్ వెంకటేశ్వర్లు రిప్రజెంటేటివ్ ఆరోగ్య శాఖ మంత్రి మాట్లాడుతూ.... 24గంటలపాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లు అందుబాటులో ఉండేలా, కార్పొరేట్ ఆసు పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసు పత్రులు ఉండేలా బిల్లులను ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. ఇందిరాదేవి రిప్రజెంటేటివ్ ప్రాథమికశాఖ మంత్రి మాట్లాడుతూ.... తాను ప్రాథమిక విద్యలో



ముఖ్యంగా ప్రభుత్వ బడులలో చిన్న పిల్లల డ్రాప్ ఔట్ లను నిలువరించేలా తల్లిదండ్రులను ప్రోత్సహించేలా, నిర్బంధవిద్య కొరకు,కేజీ నుండి పిజి వరకు ఉచితంగా విద్య కొరకు,విద్యావిధానాలు ఉండేలా మాక్ అసెంబ్లీలో బిల్లులను ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. మల్లెల రామనాథం రిప్రజెంటేటివ్ వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ.... తాను ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యవసాయ శాఖలో కనీస గిట్టుబాటు ధరపై ఒక బిల్లు,5 ఎకరాల లోపు రైతులకే ప్రభుత్వ ఫలాలు అందేలా తన బిల్లులు ఉంటాయన్నారు. ఉన్నత విద్యాశాఖమంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొఫెసర్ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ... ప్రతీ విద్యార్థి నైపుణ్యం అభివృద్ధి చెందేలా,ప్రతీ ప్రభుత్వ కాలేజీ లలో మౌలిక వసతుల కల్పనకు తన బిల్లులు ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. మిగతా పలు శాఖల మంత్రులు తాము ప్రవేశ పెట్ట బోయే బిల్లులను ఈ సమావేశంలో ప్రస్తావించారు.

రేపటి సమావేశంలో మిగతా కీలక మైన మంత్రిత్వశాఖలు వాటికి ప్రాతినిధ్యం వహించబోతున్న నాయకులు, మాక్ అసెం బ్లీలో ఆయా శాఖల మంత్రులు ప్రవేశపెట్టాల్సిన బిల్లులను చర్చిస్తారు.

## ఘనంగా సద్గురు సంత్ శ్రీ సేవలల్ మహారాజ్ 282వ జయంతి వేడుకలు




జగిత్యాల, ఫిబ్రవరి 20 (ప్రజాపాలన): జగిత్యాల పట్టణంలో సద్గురు సంత్ శ్రీ సేవలల్ మహారాజ్ 282వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్, ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్, రాయికల్ ఎంపీపీ సంధ్యారాణి, టి.టి.యు జిల్లా అధ్యక్షులు ననునావత్ రాజు, జడ్పీ సీఈఓ శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు సునావత్ దేవదాస్ నాయక్ వివిధ హెూదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, బంజారా కుల బంధువులు, నాయకులు, అశేష జనం పాల్గొన్నారు.

## కోటి వృక్షార్చనలో నాటిన మొక్కలను సంరక్షించాలి:ఎర్రబెల్లి

(మొదటిపేజీ తరువాయి)

రైతులను సంఘటితం చేయడానికి ఏర్పాటు చేసిన రైతు వేదికలలో కేవలం 9 మాత్రమే, ఇంకా పూర్తి కావాల్సి ఉంది. వెంటనే వాటిని పూర్తి చేయండి. ఉపాధి హామీ కేంద్ర నిధుల కోసం ఢిల్లీకి వెళ్లి రండి. ఇంకా మన రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు, కొత్తగా తీసుక రావాల్సిన నిధులు, పనుల కోసం తీవ్రంగా కృషి చేయాలని మంత్రి అధికారులను అదేశించారు.ఇక ఉపాధి హామీ అనుసంధాన పనులు కొనసాగాలి. వాటితో జరిగే అభివృద్ధి పనులు ప్రజలకు పూర్తి స్థాయిలో ఉపయోగ పడాలని మంత్రి ఎర్రబెల్లి చెప్పారు.పల్లె ప్రగతి, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు, కల్లాలు పూర్తి కావాలి. నిర్ణీత సమయంలో ప్రతి పని పూర్తికావడానికి అధికారులు అవసరమైతే, క్షేత్ర పరిశీలన చేయాలని మంత్రి ఆదేశించారు.

## టీఆర్ఎస్ పాలనపై చర్చించాం: షర్మిల

(మొదటిపేజీ తరువాయి)

పేదవాడికి అనారోగ్యమైతే భరోసాగా వైఎస్ నిలవాలనుకున్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా వైఎస్సార్ సేవ చేశారు. తెలుగు ప్రజలనందరినీ వైఎస్సార్ ప్రేమించారు. ప్రతి రైతు రాజు కావాలనుకున్నడు వైఎస్సార్. ప్రతి పేదవాడు లక్షాధికారి కావాలనుకున్నాడు. ప్రతి పేద విద్యార్థి ఉచితంగా పెద్ద చదువులు చదువుకోవాలని వైఎస్ ఆశించారు. ప్రతి పేదవాడికి అనారోగ్యం చేస్తే భరోసాగా నిలవాలని వైఎస్ భావించారు" అని షర్మిల గుర్తుచేశారు.

## అక్రమ అరెస్టులపై ఆగ్రహం..

(మొదటిపేజీ తరువాయి)


ఇతర రాష్ట్రాల గుండాలను తెప్పించి గిరిజనులను కొట్టించారని వ్యాఖ్యానించారు. అక్రమ షెడ్లను కూలిస్తే పోలీసులు లాఠీచార్జ్ ఎందుకు చేశారని ప్రశ్నించారు. కొందరు పోలీసులు బడా భూస్వాములకు సహకరిస్తున్నారని ఆరోపించారు. నాగార్జున సాగర్ ఎన్నికల్లో గెలిచి తీరతామని చెప్పారు. సాగర్ ఎన్నికల ఫలితాల తర్వాత తల ఏడ పెట్టుకుంటాడో సీఎం కేసీఆర్ ఆలోచించుకోవాలని బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## మరో ఎన్నికలకు రంగం...

విజయవాడ, ఫిబ్రవరి 20, :రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ పదవీ కాలం మరో నెలన్నర మాత్రమే ఉంది. మార్చి 31వ తేదీన ఆయన పదవీ కాలం పూర్తికానుంది. ఇప్పటికే పంచాయతీ ఎన్నికలను పూర్తి చేసేశారు. ఈనెల 21న పంచాయతీ ఎన్నికలు ముగుస్తాయి. వెనువెంటనే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరిపేందుకు నిమ్మగడ్డ రమేష్ కుమార్ సిద్ధమయ్యారు. ఆ తర్వాత వరసగా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు కూడా జరపాలన్నది ఆయన ఆలోచనగా ఉంది.వెంటవెంటనే ఎన్నికల షెడ్యూళ్లను విడుదల చేసేలా నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రణాళిక రూపొందిచుకున్నట్లు తెలుస్తోంది. అన్ని స్థానిక సంస్థల ఎన్నికలను మార్చి 31వ తేదీలోపు పూర్తి చేయడంపై సాధ్యాసాధ్యాలను నిమ్మగడ్డ రమేష్ కుమార్ పరిశీలిస్తున్నారు. ఇప్పటికే తనకు నమ్మకమైన అధికారులతో ఆయన సమావేశమై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై చర్చించినట్లు సమాచారం. కొన్ని కార్పొరేషన్ ఎన్నికలు జరిపేందుకు న్యాయస్థానంలో కేసులు ఉన్నాయి.ముఖ్యంగా విశాఖ వంటి కార్పొరేషన్ ఎన్నికలు జరపాలంటే న్యాయస్థానాల నుంచి క్లియరెన్స్ తెచ్చుకోవాల్సి ఉంటుంది. న్యాయస్థానాల నుంచి క్లియరెన్స్ తెచ్చే బాధ్యతను నిమ్మగడ్డ రమేష్ కుమార్ కొందరు అధికారులకు అప్పగించారని సమాచారం. మార్చి 31వ తేదీకి అన్ని ఎన్నికలు పూర్తికాకపోయినా అనుకున్న విధంగానే షెడ్యూల్ విడుదల చేయాలని నిమ్మగడ్డ రమేష్ కుమార్ భావిస్తున్నారు. ఈ మేరకు కార్యాచరణ రూపొందించారు.నిమ్మగడ్డ రమేష్ కుమార్ మరో ప్రయత్నం కూడా చేయనున్నారు. తన పదవీకాలం మూడు నెలలు ప్రభుత్వం కావాలని తొలగించిందని, దానికి అవకాశం ఇవ్వాలని కోరుతూ నిమ్మగడ్డ రమేష్ కుమార్ న్యాయస్థానాన్ని ఆశ్రయించే వీలుంది. గతంలో నిమ్మగడ్డను తొలగించి కనగరాజ్ ను నియమించడంతో న్యాయస్థానం తీర్పు వచ్చేంత వరకూ మూడు నెలలు ఆగాల్సి వచ్చింది. ప్రభుత్వ నిర్ణయం కారణంగానే తాను మూడు నెలల పదవీ కాలాన్ని కోల్పోవాల్సి వచ్చిందంటున్నారు. న్యాయస్థానంలో నిమ్మగడ్డకు అనుకూలంగా తీర్పు వస్తే మరో మూడు నెలలు నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఎన్నికల కమిషనర్ గా కొనసాగే వీలుంది. మొత్తం మీద నిమ్మగడ్డ రమేష్ కుమార్ మూడు నెలల ఎన్నికల క్యాలెండర్ ను రూపొందించుకున్నారని సమాచారం.

## రేవంత్ కు అడగడుగునా అడ్డంకులు

హైదరాబాద్, ఫిబ్రవరి 20, :కాంగ్రెస్ గురించి చెప్పేదేముంది చెప్పండి. బయట ఎన్ని పాలిటిక్స్ ఉంటాయో.. కాంగ్రెస్ పార్టీలో పాలిటిక్స్ కూడా అంతే ఉంటయ్. ముందు ఇంట గెలిచిన తర్వాతనే లీడర్లు రచ్చ గెలవాలి. వాళ్లకి ముందు ఆ తల నొప్పి తీరాల్సిందే. లేదంటే కష్టమే. లీడర్లు అంతే ఉంటారు కదా. పార్టీలో పదవుల కోసం ఫైటింగ్ తప్పదు.. అక్కడ గెలిచి.. మళ్లీ బయటి లీడర్లతో పార్టీలతో ఫైట్ చేయాలి. పార్టీని గట్టెక్కించాలి. అదే అక్కడ మెయిన్ ప్రాబ్లమ్. ఇప్పుడు కాంగ్రెస్ తెలంగాణ లీడర్ల మెయిన్ ప్రాబ్లమ్ కూడా ఇదే. రేవంత్ రెడ్డికా.. కోమటి రెడ్డి వెంకట రెడ్డికా పీసీసీ చీఫ్ పదవి అనేది ఎటూ తేలడం లేదు. ఇప్పుడే వద్దులే సాగర్ ఎన్నికల తర్వాత చూసుకుందాం అనుకున్నారు కానీ.. ప్రయత్నాలు మాత్రం మానడం లేదు. అటు రేవంత్ రెడ్డి స్పీడ్ పెంచగానే మిగతా వాళ్లు కూడా స్పీడ్ పెంచారు. ఓ పక్క రేవంత్ రెడ్డి యాత్రలు దీక్షలు చేస్తుంటే.. మిగతా సీనియర్లు కూడా అదే బాట పట్టారు. అసలు జనాలేమో.. వీళ్లు వచ్చేది ప్రజల



కోసం కాదు.. పదవి కోసం అనే క్లారిటీతో ఉన్నారు. సో దీక్షలు యాత్రలు కూడా ఎటూ ఉపయోగం లేకుండా పోతున్నయ్.ఇకపోతే.. ఈ సభల వల్ల ఇంకో క్లారిటీ వచ్చింది. ఎవరు ఏ గ్రూప్ సైడ్ నుంచుంటున్నారు అనే క్లారిటీ అందరికీ కనిపిస్తోంది. వాళ్లల్లో వాళ్లకి కూడా ఆ క్లారిటీ వస్తోంది. ఒక సీనియర్ లీడర్ అయిన రేవంత్ రెడ్డి.. సభ పెడితే.. పార్టీ లీడర్లు మొత్తం కదిలి రావాలి. కానీ.. అలా జరగలేదు. ఎందుకంటే.. రెండు వర్గాలుగా విడిపోయారు కాబట్టి.. రేవంత్ రెడ్డికి తన వర్గం లీడర్లు మాత్రమే వచ్చారు. తన వెంట రాని వారిని.. తన వర్గం కాని వారుగా చూస్తున్నారు. జనం కూడా అదే అనుకుంటున్నారు.రేవంత్ సభకి కూడా కాంగ్రెస్ లీడర్లు భారీగానే వచ్చారు. కానీ.. సీనియర్లు మాత్రం రాలేదు. ఎక్కువ మంది సీనియర్లు.. రాకుండానే ఉన్నారు. సో.. వాళ్లంతా కోమటిరెడ్డి వెంకటరెడ్డి వర్గం అనే విషయంలో క్లారిటీ వచ్చింది. ఉత్తమ్, జానారెడ్డి, వీహెచ్, శ్రీధర్ బాబు, భట్టి, మధుయాష్కీ లాంటి వారు సభకి రాకపోవడంతో.. వీరంతా రేవంత్ రెడ్డిని వ్యతిరేకిస్తున్నారు అనే విషయం అర్థం అవుతోంది. కాంగ్రెస్ పార్టీలో మెయిన్ గా కనిపించే సీనియర్లు మొత్తం రేవంత్ సభకి రాకపోవడంతో.. ఇక రేవంత్ కి పీసీసీ చీఫ్ పదవి కష్టమే అంటున్నారు.

## సాగర్ లో కమలం కొత్త వ్యూహాలు

నల్గొండ, ఫిబ్రవరి 20,:తెలంగాణలో దూకుడు మీదున్న బీజేపీ కొత్త వ్యూహాలకు పదును పెడుతుంది. దుబ్బాక ఉప ఎన్నిక,గ్రేటర్ లో గెలుపుతో ఊపు మీదున్న కమలదళం సాగర్ ఉపఎన్నికలో అనూహ్య నిర్ణయంతో అన్ని పార్టీలకు షాక్ ఇవ్వబోతుందా.నిన్నటి వరకు సరైన అభ్యర్థి లేరన్న కామెంట్స్ కి ఆ ఒక్క నిర్ణయంతో చెక్ పెట్టనుందా..సాగర్ బీజేపీ వ్యూహం రాజకీయవర్గాల్లో ఆసక్తిరేపుతుంది.సాగర్ ఉపఎన్నికను రాజకీయ పక్షాలన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్ ఇప్పటికే సీనియర్ లీడర్ జానారెడ్డిని అభ్యర్థిగా ప్రకటించి రేసులో ముందుండగా అధికార టీఆర్ఎస్ దుబ్బాక షాక్ తో అభ్యర్థి ఎంపిక పై ఆచితూచి అడుగులు వేస్తుంది. బీజేపీ ఒకసమయంలో జానారెడ్డి కుమారుడు రఘువీర్ రెడ్డి పేరును కూడా పరిశీలించింది. కానీ జానారెడ్డి పార్టీ మారేందుకు సుముఖంగా లేకపోవడంతో ఆ పేరు పక్కన పడిపోయింది. విజయశాంతిని బరిలో దింపుతున్నట్టు కూడా ప్రచారం జరిగింది. ఇక గతంలో పోటి చేసిన నివేదిత రెడ్డి,మరో బీజేపీ నేత అంజయ్య యాదవ్ టిక్కెట్ రేసులో తామున్నామంటు ప్రచారం కూడా మొదలెట్టేశారు.అత్యంత కీలకంగా భావిస్తున్న సాగర్ ఉపఎన్నికలో బీజేపీ నుంచి సరైన అభ్యర్థి లేకపోవడం ఆ పార్టీని కాస్త డిఫెన్స్ లో పడేసింది. ఇదే సమయంలో కమలదళం అనూహ్యనిర్ణయం తీసుకుందన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో హల్ చల్ చేస్తుంది. కొంత కాలంగా పార్టీ పై అసంతృప్తిగా ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కాషాయ కండువా కప్పేసి ఆయన్ను పోటీకి దించాలని చూస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బహిరంగంగానే పార్టీ మారతానంటూ కూడా ఓ దశలో ప్రకటించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యేగా గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటి చేసి విజయం సాధించారు. ఆయన్ను తీసుకొచ్చి నాగార్జున సాగర్‌లో పోటీ చేయిస్తే ఒకవేళ ఆయన గెలిస్తే అప్పుడు ఏదో ఒక చోట ఎమ్మెల్యేగా ఉండాలి కాబట్టి, ఆయన మునుగోడుకు రాజీనామా చేస్తారని అప్పుడు తెలంగాణలో మరో ఉప ఎన్నిక వస్తుందని, ఆ రకంగా తెలంగాణలో ఎన్నికల వేడి తగ్గకుండా చూసుకోవచ్చనేది బీజేపీ వ్యూహంగా చెబుతున్నారు. అయితే ఇప్పటికే ఎమ్మెల్యే అయిన కోమటిరెడ్డిని తీసుకొచ్చి సాగర్‌లో పోటీ చేయిస్తే అది ఎంత మేర ప్రభావం చూపుతుందనేది కూడా మరో వర్గం వాదన.ఎమ్మెల్సీ చిన్నపరెడ్డికి బీజేపీ ఆఫర్ ఇచ్చినా ఆయన అధికార టీఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశిస్తున్నారు. నోముల తనయుడు భగత్ టిక్కెట్ రేసులో ఉన్నా మంత్రి జగదీశ్ రెడ్డి సన్నిహితుడు కోటిరెడ్డి, ఎమ్మెల్సీ చిన్నపరెడ్డిలో ఒకరు టీఆర్ఎస్ అభ్యర్థిగా ఉండే అవకాశం ఉంది. వీరందరితో పాటు అదే ప్రాంతానికి చెందిన మరో ఎన్ఆర్ఐ కూడా బీజేపీ టికెట్ ఆశిస్తున్నట్టు తెలుస్తుంది. అయితే ఈ త్రిముఖ పోటిలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని బరిలో దించితే గెలిచే చాన్స్ ఉందని బీజేపీ లెక్కలేస్తుందన్న ప్రచారం ఊపందుకుంది.

## గ్రేటర్ లో పదవుల కోసం పోటీ


హైదరాబాద్, ఫిబ్రవరి 20 : రాజకీయాల్లో ఎన్నికల్లో పోటి చేసి గెలవడం ఒక ఎత్తైతే.. గెలిచాక పెద్ద పదవుల్లో చేరటం మరో ఎత్తు. గ్రేటర్ హైదరాబాద్ లో కార్పోరేటర్లుగా గెలిచిన వాళ్ళు మేయర్ అవ్వాలనుకుంటారు.. లేదంటే డిప్యూటీ మేయర్ కావడానికి ప్రయత్నిస్తారు. ఆరెండు పదవుల పంపిణి పూర్తవ్వడంతో ఇటు ఆర్థికంగా, అటు రాజకీయంగా ఉపయోగపడే కీలక పదవుల పై కన్నేశారు గ్రేటర్ కార్పోరేటర్లు.రాజకీయాల్లో ఒక్కో మెట్టూ జాగ్రత్తగా ఎక్కాలి. ఎన్నికల్లో గెలిచాక.. కొంచెం పెద్ద పదవి కోసం పోటీ పడాలి. ఇప్పుడు గ్రేటర్ ఎన్నికల్లో గెలిచిన కార్పోరేటర్లంతా ఇదే పనిలో ఉన్నారు. అదే స్టాండింగ్ కమిటీ మెంబర్. ఈ పదవుల కోసం కార్పోరేటర్లు ఎవరి ప్రయత్నాలు వాళ్లు చేసుకుంటున్నారు.హైదరాబాద్‌లో 150 డివిజన్లకు కొత్త కార్పొరేటర్లు ఎన్నికయ్యారు. ఇప్పటికే మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను టీఆర్ఎస్ దక్కించుకుంది. రెండు పదవులు ఆశించిన చాలా మంది సీనియర్ కార్పొరేటర్లు ఫీల్ అయ్యారు. అయితే ఇప్పుడు అయిందేదో అయిపోయిందని స్టాండింగ్ కమిటీ పదవుల పై గురిపెట్టారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్‌లో స్టాండింగ్ కమిటీకి చాలా ప్రాధాన్యం ఉంటుంది. గ్రేటర్ అభివృద్ధి కోసం ఏ నిర్ణయం జరగాలన్నా స్టాండింగ్ కమిటీ ఆమోదం ఉండాల్సిందే. ఒక రకంగా చెప్పాలంటే స్టాండింగ్ కమిటీ మెంబర్ అంటే పెద్ద పోస్ట్ కిందే లెక్క. వాస్తవానికి మున్సిపల్ చట్టం ప్రకారం 10 మంది కార్పొరేటర్లకు ఒక స్టాండింగ్ కమిటీ మెంబర్ ఉంటారు. ఈ లెక్కన ప్రస్తుతం సభలో 56 మంది టీఆరెస్, 47 మంది బిజెపి, 44 మంది ఎంఐఎం సభ్యులు ఉన్నారు. అంటే 5 లేదా ఆరుగురికి టీఆర్ఎస్ కోటాలో స్టాండింగ్ కమిటీ సభ్యులుగా అవకాశం దక్కనుంది.బిజెపి, ఎంఐఎంలకు చెరో నాలుగు నాలుగు స్టాండింగ్ కమిటీ సభ్యత్వాలు దక్కనున్నాయి. గత గ్రేటర్ కౌన్సిల్‌లో టీఆర్ఎస్, ఎంఐఎంకు మాత్రమే స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉన్నారు. దీంతో ప్రతి సభ్యునికీ ఏడాది కాలం అవకాశం ఇచ్చి.. ఆ తర్వాత కొత్త వాళ్లకు ఛాన్స్ ఇచ్చారు. మరి, ఈసారి ఎలా ఇస్తారో చూడాలి. ఈ నేపథ్యంలో స్టాండింగ్ కమిటీ సభ్యులుగా అవకాశం కోసం ఇప్పటికే చాలా మంది సీనియర్ కార్పొరేటర్లు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరిని ఈ పదవులు వరిస్తాయో చూడాలి.

# సిరులు కురిపిస్తున్న వేరుసెనగ



వరంగల్, ఫిబ్రవరి 20, :రైతుల ఇంట సిరుల పంట పండింది.. గతంతో పోల్చితే ఈ యాసంగిలో వేరుశనగ ఎక్కువ విస్తీర్ణంలో సాగైంది. దిగుబడి ఆశాజనకంగా ఉంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 2.60 లక్షల ఎకరాలలో పంటను సాగు చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 1,24,460 ఎకరాలలో పంట సాగు కావడంతో రాష్ట్రంలో అధికంగా సాగైన జిల్లాగా పేరొందింది. ప్రస్తుతం పంట చేతికి రాగా మార్కెట్లు వేరుశనగ రాసులతో కళకళలాడుతున్నాయి. సాగు అధికంగా కావడంతో ప్రభుత్వం మొదటి సారి వేరుశనగ కొనుగోలు కేంద్రాలను కూడా ప్రారంభించింది. ఈ కేంద్రాలలో మద్దతు ధర లభిస్తుండటంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యాసంగి సీజన్‌లో వేరుశనగ పంటను సాగు చేసిన రైతుల పంట పండింది. గతేడాదికన్నా ఈసారి అధికంగా పంట సాగు చేపట్టారు. దిగుబ డి కూడా బాగా వస్తుండటంతో ఈ పంట రైతుల ఇంట సిరులు కురిపిస్తున్నది. 2.60 లక్షల ఎకరాలలో సాగు.. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 2,60,755 ఎకరాలలో వేరుశనగ పంటను ఈ యాసంగిలో సాగు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురవడం.. ప్రాజెక్టుల్లోకి నీరు రావడంతో ఎంజీకేఎల్ఐ, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల ద్వారా రిజర్వాయర్లు, చెరువులను కృష్ణా నీటితో నింపారు. దీంతో కాలువలకు నీటిని వదలడంతో సాగుబడులు పెరిగాయి. నీటి సౌలభ్యం పెరగడంతో మొదట వేరుశనగ సాగుకు రైతన్న ప్రాధాన్యమిచ్చాడు. ఆ తర్వాత వరిని సాగు చేశాడు. అయితే గతేడాదికన్నా ఈసారి 20 శాతం వేరుశనగ సాగు పెరిగింది. యాసంగి సీజన్‌లో ఉమ్మడి జిల్లా రైతన్నలు అధికంగా వేరుశనగను సాగు చేసారు. నేడు పంట చేతికందుతున్నది. పలు ప్రాంతాల్లో వేరుశనగను మార్కెట్‌కు తరలిస్తున్నారు. దీంతో ఏ మార్కెట్‌లో చూసినా వేరుశనగ రాసులే దర్శనమిస్తున్నాయి. నీటి వసతి ఉండటంతో దిగుబడి బాగా వచ్చింది. దీంతో రైతన్న ఇంట సిరులు నిండాయి. గతంలో ఎప్పుడూ యాసంగి సీజన్‌లో ఇంత పెద్ద మొత్తంలో వేరుశనగ పంట సాగైన దాఖలాలు లేవు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు తొలిసారిగా ప్రభుత్వం వేరుశనగ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. మద్దతు ధర రూ.4250 లుగా నిర్ణయించింది. వనపర్తి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, గద్వాల, పెబ్బేరు, మదనాపురం, మక్తల్, దేవరకద్ర మార్కెట్లు వేరుశనగతో కళకళలాడుతున్నాయి. యాసంగి సీజన్‌లో నాగర్‌కర్నూల్ జిల్లాలో 1,24,460 ఎకరాల్లో వేరుశనగ పంట సాగైంది. ఇంత ఎక్కువ మొత్తంలో రాష్ట్రంలో ఎక్కడా సాగు కాలేదు. మహబూబ్‌నగర్ జిల్లా 57 వేల ఎకరాల్లో, వనపర్తి జిల్లాలో 55 వేల ఎకరాలు, గద్వా ల జిల్లాలో 23,302 ఎకరాలలో పంట సాగైంది. దిగుబడులు సైతం గతంలోకంటే అధికంగా వస్తుండటంతో రైతులు ఈ పంట సాగుపై ఆసక్తి చూపుతున్నారు. యాసంగిలో సాగు చేసిన వేరుశనగ దిగుబడి ఆశాజనకంగా ఉందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. గతంలో బోరు బావులపైనే ఆధారపడి పంటను సాగు చేయగా.. నేడు ఎత్తిపోతల ద్వారా నీటిని అందిస్తుండటంతో పంటు సాగు పెరిగింది. గతంలో ఎకరాకు 5 నుంచి 6 క్వింటా ళ్లు మాత్రమే దిగుబడి రాగా.. నేడు పది క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. ఎత్తిపోతల పుణ్యమా అని రెండేళ్ల నుంచి ఉమ్మడి పాలమూరు జిల్లా రూపురేఖలే మారా యి. గతంలో నీటి సౌలభ్యం లేక వానకాలం పంట సాగు అనంతరం బతుకు దెరువు కోసం ఇతర పట్టణాలకు వలస వెళ్లేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పెండింగ్ ప్రాజెక్టుల పూర్తితోపాటు కొత్త ప్రాజెక్టులు చేపట్టారు. కృష్ణా జలాలను ఒడిసి పట్టేందుకు ఎత్తిపోతల ద్వారా నీటిని మళ్లించారు. రిజర్వాయర్లు, చెరువులను నింపారు. కా లువలకు నీటిని వదిలారు. దీంతో బీళ్లుగా దర్శనమిచ్చిన పొలాలు సైతం సాగులోకి వచ్చాయి. ఏడాదికి రెండు పంటలు బ్రహ్మాండంగా పండుతున్నాయి. సొంత ఊళ్లల్లోనే వ్యవసాయం బాగా ఉండటంతో వలసలు వెళ్లిన వారు సైతం తిరిగి గ్రామాలకు వాపస్ వస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 675 చెరువులను నీటితో నింపారు. ఎంజీకేఎల్ఐ పరిధిలో 400 చెరువులు, భీమా ఫేస్–2లో 105, నెట్టెంపాడ్‌లో 100, భీమా ఫేస్–1లో 45, కోయిల్‌సాగర్ పరిధిలో 25 చెరువులను నింపారు. ఎండా కాలమంతా బతుకు దెరువుకు వలస వెళ్లేవాళ్లం.. ఈ ఏడాది ఎత్తిపోతల ద్వారా కృష్ణా జలాలు రావడంతో రిజర్వాయర్లు, చెరువులు జలకళను సంతరించుకున్నాయి. వ్యవసాయం పెరిగింది. ఏడాదికి రెండు పంటలు పండుతున్నాయి. నాకున్న కొంత భూమిలో అర ఎకరాలో వేరుశనగ సాగు చేశాను. కరెంటు సమస్య లేదు. దీంతో వేరుశనగ సాగు చేశా.. ఖర్చులన్నీ పోనూ రూ.10 వేలు మిగిలాయి.

## స్టాలిన్..ముందర కాళ్ల బంధం



చెన్నై, ఫిబ్రవరి 20, : కాంగ్రెస్ ను వదులుకోకుండా ఏదో రకంగా సంతృప్తి పర్చాలన్నది డీఎంకే అధినేత స్టాలిన్ ఉద్దేశ్యంగా కన్పిస్తుంది. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమకు ఎక్కువ స్థానాలను కావాలని పట్టుబడుతోంది. అయితే ఇందుకు స్టాలిన్ సిద్ధంగా లేరు. గత ఎన్నికల ఫలితాలను తమకు గుణపాఠం నేర్పాయంటున్నారు. డీఎంకే హవాతోనే సీట్లు గెలుస్తామని, కూటమిలోని పార్టీల కారణంగా అధికారానికి దూరం కావాల్సి వస్తుందని, మరోసారి అటువంటి తప్పులు జరగకూడదని స్టాలిన్ గట్టిగా నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్ ను వదులుకోవడం ఇష్టంలేదు. మోదీ మీద మోజు తగ్గిపోతున్న నేపథ్యంలో జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ అండదండలు కాంగ్రెస్ కు అవసరం. అయితే తమిళనాడులో కాంగ్రెస్ ప్రభావం ఏమాత్రం ఉండదు. ఇది తెలిసినా కాంగ్రెస్ పార్టీ గొంతెమ్మ కోర్కెలను కోరడాన్ని స్టాలిన్ తప్పుపడుతున్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అరవై స్థానాలను ఆశిస్తుంది. లేకుంటే గత ఎన్నికలలో కేటాయించిన 41 నియోజకవర్గాలనయినా ఇవ్వాలని కాంగ్రెస్ నేతలు కోరుతున్నారు.కానీ స్టాలిన్ ఈ ప్రతిపాదనకు ససేమిరా అంటున్నారు. కాంగ్రెస్ ను సంతృప్తి పర్చేందుకు ప్రత్యేక వ్యూహరచనలను చేస్తున్నారు. ఇటు కాంగ్రెస్ ను వదులుకోకూడదు. అలాగని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కారణంగా తాము నష్టపోకూడదు. ఇదీ స్టాలిన్ ఆలోచన. అందుకోసమే రానున్న కాలంలో తమిళనాడు నుంచి రెండు రాజ్యసభ స్థానాలను కాంగ్రెస్ పార్టీకి కేటాయిస్తామని సంకేతాలను కాంగ్రెస్ అధిష్టానానికి పంపారు.నిజానికి రాజ్యసభలో కాంగ్రెస్ అధిష్టానానికి అవసరం ఉంది. కొందరు సీనియర్ నేతలకు కాంగ్రెస్ హైకమాండ్ రాజ్యసభ పదవులను కేటాయించాలి. అప్పుడే కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ సెట్ అవుతుంది. అతి తక్కువ రాష్ట్రాల్లో అధికారంలో ఉండటంతో రాజ్యసభ సభ్యులను ఎంపిక చేయడం కాంగ్రెస్ కు కష్టంగా మారింది. అందువల్లనే వీక్ పాయింట్ పై స్టాలిన్ కొట్టినట్లు తెలుస్తోంది. దీంతో పాటు అధికారంలోకి వస్తే కాంగ్రెస్ కు రెండు మంత్రి పదవులు ఇస్తామని కూడా స్టాలిన్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. మొత్తం మీద స్టాలిన్ రాజ్యసభ స్థానాలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు తప్పించి అసెంబ్లీ స్థానాలను ఇచ్చేందుకు మాత్రం రెడీగా లేరు.

## వామనరావు కేసులో కొత్త కోణాలు

కరీంనగర్, ఫిబ్రవరి 20, :రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన హైకోర్టు లాయర్ వామన్ రావు దంపతుల హత్యకు ఆలయ వివాదమే కారణమా లేక గుడి గొడవ ముసుగులో మరో కుట్ర దాగుందా అన్న అంశాల పై దృష్టి పెట్టారు పోలీసులు. దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు..బిట్టు శ్రీను అనే మరో నిందితుణ్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ హత్య కేసులో బిట్టు శ్రీనుకు కూడా భాగం ఉన్నట్టు..పోలీసులు చెబుతున్నారు. మర్డర్ చేసేందుకు ఆయుధాల్ని సప్లయ్ చేసింది ఇతడేనని నిర్ధారించారు.వామన్ రావు హత్య వెనక ఉన్న పెద్దలెవరు ఇప్పుడీ కేసులో ఈ అంశాలపైనే పోలీసులు ఫోకస్ పెట్టారు.న్యాయవాది దంపతుల హత్యకేసులో దర్యాప్తువేగం పెంచారు పోలీసులు. ఇప్పటికే ముగ్గుర్ని అరెస్టు కాగా? మరో నిందితుడు బిట్టు శ్రీనును అదుపులోకి తీసుకున్నట్టు డీసీపీ రవీందర్ తెలిపారు. న్యాయవాదుల హత్య కోసం..వాహనం, ఆయుధాలు సమకూర్చినట్లు బిట్టు శ్రీనుపై అభియోగాలు ఉన్నాయి. ప్రధాన నిందితుడైన కుంట శ్రీనివాస్‌కు కారు ఇవ్వడంతోపాటు, హత్యకు వినియోగించిన రెండు కత్తులనూ బిట్టుశ్రీనే సమకూర్చాడని పోలీసులు నిర్ధరించారు. బిట్టు శ్రీను పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధుకర్‌కు స్వయానా మేనల్లుడు కావడంతో ఈ కేసు కీలక మలుపు తిరిగింది.వామన్‌రావు దంపతలు హత్యకు ఉపయోగించిన కత్తుల్ని మంథనిలో ఓ పండ్ల దుకాణం నుంచి తీసుకొచ్చారని తెలుస్తోంది. ఆ దుకాణం ఓ ప్రజాప్రతినిధికి చెందినదిగా తెలిసింది. ఆ ప్రజాప్రతినిధిని విచారిస్తే మరిన్ని విషయాలు బహిర్గతమయ్యే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. బిట్టు శ్రీనివాస్‌ను విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది.మంథని మాజీ ఎమ్మెల్యే జడ్పీ చైర్మన్ పుట్ట మధుకు స్వయానా మేనల్లుడైన బిట్టు శ్రీనుకు నేరచరిత్ర పెద్దగానే ఉంది. పుట్ట మధు తన తల్లి లింగమ్మ పేరిట నిర్వహించే చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌గా ఉన్న బిట్టు శ్రీను. పలు కేసుల కారణంగా.. బిట్టు శీనుపై గతంలోనే రౌడీషీట్ నమోదైంది. పుట్ట మధు మొదటిసారి ఎమ్మెల్యే అయ్యాక.. శీను పై ఉన్న రౌడీషీట్ తొలగించారు. నియోజకవర్గంలో జరిగే ప్రతి దందాలోనూ బిట్టు శ్రీను మామూళ్లు వసూలు చేస్తుండటాడనీ? మంథనిలో జరిగే ప్రతి సెటిల్మెంట్లో బిట్టు శీను ప్రమేయం ఉంటుందనీ ఆరోపణలున్నాయి. జిల్లాలో ఇసుక అక్రమ రవాణాలో బిట్టు శీను ఆరితేరాడనే అభియోగాలున్నాయి.

## వైరా మున్సిపాల్టీ అంటే భయం..భయం

ఖమ్మం, ఫిబ్రవరి 20, :ఖమ్మం పరిధిలోని మున్సిపాలిటీ ఏర్పాటు చేసి 30 నెలలు అయ్యింది. ఇక్కడ తొలిసారి జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండానే ఎగిరింది. ఇంకేముంది. అధికారంలో ఉన్న పార్టీ, కొత్తగా మున్సిపాలిటీ అయింది. అభివృద్ధికి హద్దులేదన్న అంత సంబరపడ్డారు. మున్సిపాలిటిలో ఇప్పటికే ఎనిమిది మంది కమిషనర్లు మారారు. ఒకరి తర్వాత మరొకరు..అక్కడికి వస్తున్నారు, వెళ్తున్నారు. మున్సిపాలిటీ పై దృష్టిపెట్టాలంటే మాత్రం అమ్మో అంటున్నారు.ఖమ్మం జిల్లా వైరా ముప్పై నెలల క్రితం మున్సిపాలిటీగా ఏర్పడింది. అధికారపార్టీనే మున్సిపాలిటిలో విజయం సాధించడంతో ఇక వైరా సమస్యలు తీరినట్లే అనుకున్నారు స్థానికులు. కానీ సీన్ మాత్రం వేరేలా ఉంది. ఇప్పటివరకు ఇక్కడికి వచ్చిన ఇంఛార్జ్ కమిషనర్లు పట్టుమని మూడు నెలలు కూడా ఉండలేదు. ఇప్పటికే ఏడుగురు మారిపోయారు. ఇప్పుడు మణుగూరు కమిషనర్‌గా పనిచేసిన వెంకటస్వామి..వైరాకు ఎనిమిదో కమిషనర్‌గా వచ్చారు. ఆయనైనా ఎంతకాలం ఇక్కడ పనిచేస్తారో అని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.2018 ఆగస్టులో వైరా మున్సిపాలిటీగా అవతరించినప్పటికీ.. ఇంతకాలం ఇంఛార్జ్ కమిషనర్లే ఉన్నారు. పంచాయతీల్లో పనిచేసేవారినే.. మున్సిపాలిటీకి అలాట్ చేశారు. అసలు ఇంతమంది మారిపోవడానికి కారణం ఏంటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇక్కడి మున్సిపాలిటీలో ఉద్యోగుల తీరు, రాజకీయాల వల్లే ఎవరూ తమ పని చేసుకోలేకపోతున్నారట. ఇక్కడి వ్యవహారాలను సరిదిద్దడానికి ఓ ఐఏఎస్ అధికారి కూడా ప్రయత్నించి ఆ తర్వాత చేతులు ఎత్తేశారట.వైరా మున్సిపాలిటిలో 80 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. వారి కోసం ప్రతి నెలా పది లక్షలకు పైగా ఖర్చు అవుతోంది. ఇంతమంది ఉద్యోగులు.. పెద్ద మున్సిపాలిటీల్లో కూడా ఉండకపోవచ్చు. మరోవైపు ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల వ్యవహారంలో కాంట్రాక్టర్లకు, వార్డు సభ్యులకు మధ్య వివాదం కొనసాగుతోంది. ఆ సమస్యను పరిష్కరించడంలో కూడా ఇంఛార్జ్ కమిషనర్లు విఫలమయ్యారు. ఇక రాజకీయాలు సరే సరి. ఇప్పటికైనా వైరా మున్సిపాలిటీ తలరాత మారుతుందో ఇది ఇలాగే కంటిన్యూ అవుతుందో చూడాలి.

# చంద్రులకు... సన్... స్ట్రోక్స్..!



హైదరాబాద్, ఫిబ్రవరి 20, :పార్టీ అధినేతలకు తన వారసత్వాన్ని రాజకీయంగా కొనసాగించడం అనివార్యం. ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల్లో ఇది సర్వ సాధారణం. ప్రజామోదం ఉన్న వారికి ఖచ్చితంగా వారసత్వం కలసి వస్తుందని అనేక రాష్ట్రాల్లో సంఘటనలు రుజువు చేస్తున్నాయి. జాతీయ స్థాయిలో వారసత్వంగా అందివచ్చిన అవకాశం పార్టీ పరంగా లభించినా రాహుల్ గాంధీకి ప్రజామోదం ఇంతవరకూ లభించలేదు. ఇక ఉత్తర్ ప్రదేశ్ లో అఖిలేష్ యాదవ్ ఒకసారి ముఖ్యమంత్రి కాగలిగినా, ఆయన నాయకత్వంలో పార్టీ ఓటమి పాలయింది. తమిళనాడు ఎన్నికలను చూస్తే కరుణానిధి స్థానంలో ఆయన కుమారుడు స్టాలిన్ కు పార్టీ పగ్గాలు అందాయి. త్వరలో జరిగే ఎన్నికల ఫలితాలు స్టాలిన్ ను ప్రజలు ఆదరిస్తారా? లేదా? అన్నది తేలుతుంది. కరుణానిధి బతికున్నంతవరకూ స్టాలిన్ కు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం దక్కలేదు. ఇక మన రెండు తెలుగు రాష్ట్రాల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారసుడిగా వచ్చిన వైఎస్ జగన్ స్వయం కృషితో ముఖ్యమంత్రి కాగలిగారు.తెలంగాణలో తాజాగా కేసీఆర్ తన కుమారుడికి ముఖ్యమంత్రి పదవి అప్పగించేది లేదని తెగేసి చెప్పారు. తాను పదేళ్ల కాలం పాటు ముఖ్యమంత్రిగా ఉంటానని కేసీఆర్ స్పష్టం చేశారు. వారసుడికి ఇంకా ప్రజామోదం లభించలేదని కేసీఆర్ అభిప్రాయపడి ఉండవచ్చు. ఇక తెలుగుదేశం పార్టీలో అధినేత చంద్రబాబు తన వారసుడిని ఫోకస్ చేయాలని నిర్ణయించారు. అధికారంలో ఉన్నప్పుడు మంత్రిపదవిని కట్టబెట్టారు. పార్టీలో తన తర్వాత స్థానాన్ని చంద్రబాబు కల్పించారు.ఇంతవరకూ బాగానే ఉన్నా చంద్రబాబు వయసు మీద పడుతుండటంతో వెంటనే లోకేష్ ను రాజకీయంగా ఎదగనివ్వాలన్నది ఆయన ఉద్దేశ్యంగా కన్పిస్తుంది. పార్టీ అధికారాన్ని కోల్పోవడంతో ఈసారి ఎన్నికలకు కూడా చంద్రబాబు నేతృత్వం వహిస్తారు. వచ్చే ఎన్నికల్లో గెలిస్తే లోకేష్ కు ముఖ్యమంత్రి పదవి ఇచ్చే అవకాశముంది. ఎందుకంటే కేసీఆర్ పై కుటుంబపరమైన వత్తిడులు లేవు. కానీ చంద్రబాబు మాత్రం లోకేష్ విషయంలో కుటుంబపరమైన వత్తిడులు ఎదుర్కొంటు న్నారు. 2014 తర్వాత కూడా చంద్రబాబుపై కుటుంబ పరంగా వచ్చిన వత్తిడి కారణంగానే చంద్రబాబు లోకేష్ ను మంత్రిని చేశారంటారు. దీంతో అధికారం వచ్చిన వెంటనే చంద్రబాబు విధిగా లోకేష్ కు బాధ్యతలను అప్పగిస్తారన్న టాక్ పార్టీలో బలంగా విన్పిస్తుంది.

ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 21, ఫిబ్రవరి 2021

# కార్పొరేట్లకే 'రక్షణ' బడ్జెట్

భారతీయ జనతాపార్టీ నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం... రక్షణ విధానంలో తమకు ఎవరూ సాటిరారని డబ్బా వాయించుకుంటోంది. రక్షణ వ్యవహారాల్లో, ఆధునీకరణ విషయంలో, బడ్జెట్ కేటాయింపుల్లో, సైనిక శక్తి సామర్థ్యాన్ని బలోపేతం చేయడంలో గత పాలక వర్గాలు విఫలమయ్యాయట! మోడీ అధికారం లోకి రాగానే 2014లో గతంలో వాజ్‌పేయి ప్రవేశ పెట్టిన నూతన రక్షణ పారిశ్రామిక విధానానికి, ముఖ్యంగా అమెరికాతో కుదుర్చుకున్న వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా ఎఫ్‌డిఐ ని పెంచిందని గొప్పలు పోయింది. బడ్జెట్ కేటాయింపుల విషయంలో ముఖ్యంగా 'విధానపరమైన మద్దతు, ప్రోత్సహకాలు' అనే సూత్రాల ఆధారంగా 10 అంశాలతో కూడుకున్నదని బిజెపి చెప్పుకుంటోంది. 1. ఎఫ్‌డిఐ విధానం 2. వ్యూహాత్మక భాగస్వామ్యం 3. డిఫెన్స్ ఆఫ్‌సెట్ విధానం 4. డిఫెన్స్ ఇండిస్ట్రియల్ కారిడార్లు 5. పారిశ్రామిక లైసెన్సులు 6. డిఫెన్స్ ఎక్సలెన్స్ ఇన్నోవేషన్లు 7. డిఫెన్స్ ఇన్వెస్టర్ సెల్ 8. ఎగుమతులకు అనుమతి 9. ప్రయివేటు కంపెనీలకు రిజిస్ట్రేషన్ అనుమతి అవకాశం 10. మేకిన్ ఇండియా పోర్టల్. ఈ విధానాల వెలుగులోనే గత ఆరేళ్లగా బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయి. 'రక్షణ బడ్జెట్ వివిధ శాఖలకు ఎలా కేటాయించబడింది?' అని చర్చించే ముందు పైన తెలిపిన విధానపరమైన మద్దతు, ప్రోత్సాహకాల విధానాన్ని పరిశీలిస్తే దేశీయంగా 9 ప్రభుత్వ రంగ రక్షణ పరిశ్రమలు, 41 ఆయుధ కర్మాగారాల ఉత్పత్తులు దాదాపు 75-80 శాతం, సుమారు 274 వివిధ రకాల ఆయుధ ఉత్పత్తులను 446 లెసెన్స్‌ల రూపంలో బడా కార్పొరేట్ సంస్థలకు మంజూరు చేశారు. ప్రధానంగా ఈ ఉత్పత్తులు ఇండిస్ట్రియల్ క్లస్టర్ జోన్లలో 1. టాటా అడ్వాన్స్ సిస్టమ్స్ 2. రిలయన్స్ డిఫెన్స్ ఇంజనీరింగ్ లిమిటెడ్ 3. మహింద్రా 4. ఆదానీ డిఫెన్స్ అండ్ ఏరో స్పేస్ 5. గోద్రేజ్ ఏరో స్పేస్ 6. ఎల్ అండ్ టి 7. కిర్లోస్కర్ లిమిటెడ్ 8. డైనమిక్ టెక్నాలజీస్ 9. అశోక్ లేలాండ్ 10. పుంజ్ లాయిడ్ 11. జెన్‌టెక్ 12. అస్త్రా మైక్రోవేవ్స్ లిమిటెడ్, అనేక మధ్యతరహా పరిశ్రమలకు సైనికులకు కావలసిన యూనిఫాం మొదలుకొని అసాల్ట్ రైఫిళ్లు, ఫీల్డ్ గన్నులు, మిసైళ్లు, భారీ వాహనాలు, భారీ యుద్ధ ట్యాంకులు, యుద్ధ విమానాలు ఉత్పత్తి చేయడానికి విధానపరమైన అనుమతులు ఇచ్చిందీ ప్రభుత్వం. వీటితోపాటు నాగ్‌పూర్‌లో ధీరూభారు అంబానీ ఏరో స్పేస్ పార్కు, తమిళనాడులో ఒక ఇండిస్ట్రియల్ పార్కు, బెంగళూరు, ఢిల్లీ, హర్యానా, కొచ్చి, తెలంగాణలో ఆదిభట్ల మొదలగు అనేక ప్రాంతాల్లో ప్రయివేటు రంగంలో ఈ క్లస్టర్లు ఏర్పాటు చేశారు. పై నేపథ్యంలో 41 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలకు గత ఆరేళ్లగా కేటాయింపులు తగ్గిస్తూ తాజాగా 2021-22 ఆర్థిక సంవత్సరానికి రూ. 113.88 కోట్లు మాత్రమే కేటాయించారు. రక్షణ పరిశోధనకు మొత్తం రక్షణశాఖ బడ్జెట్‌లో 2021-22 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ, క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ కలిపి రూ. 20 వేల 457 కోట్లు మాత్రమే కేటాయించారు. రక్షణ రంగ పరిశ్రమల కేటాయింపులు పరిశీలిస్తే అసలు కథ అర్థమవుతుంది. హిందుస్థాన్ షిప్‌యార్డ్ విశాఖపట్నం 2020-21 ఆర్థిక సంవత్సరానికి వడ్డీ, సబ్సిడీ రూపంలో రూ. 4 కోట్ల 84 లక్షలు కేటాయించి ఖర్చు చేసింది శూన్యం. 2021-22 ఆర్థిక సంవత్సరానికి కేటాయింపులు '0'. మరొక ముఖ్యమైన పరిశ్రమ బిఇఎంఎల్ (బెంగుళూరుకు) 2020-21 ఆర్థిక సంవత్సరానికి క్యాపిటల్ ఇన్‌వెస్ట్‌మెంట్‌గా రూ. 620 కోట్లు కేటాయించి ఖర్చు చేసింది ఒక కోటి మాత్రమే. తాజాగా ఈ పరిశ్రమను ప్రయివేటీకరణ చేయాలన్న మోడీ ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా 54 శాతం ఉన్న ప్రభుత్వ వాటాను 38 శాతానికి తగ్గించారు. మరొక సంస్థ భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్‌కు 2020-21 సంవత్సరానికి క్యాపిటల్ ఇన్‌వెస్ట్‌మెంట్‌గా రూ. 716 కోట్లు కేటాయించి 2021-22 సంవత్సరానికి కేటాయింపులు '0' (శూన్యం). మరొక ప్రధానమైనటువంటి క్షిపణి ఉత్పత్తులు చేస్తున్న బిడిఎల్ కు 2020-21 సంవత్సరానికి రూ. 2404 కోట్లు కేటాయించి 2021-22 ఆర్థిక సంవత్సరానికి ఏ మాత్రం కేటాయింపులు చేయలేదు. ప్రస్తుతం ఉన్న రూ. 8100 కోట్ల విలువైన ఉత్పత్తి పైనే రానున్న నాలుగైదు సంవత్సరాలకు ఈ పరిశ్రమ మనుగడ ఆధారపడి ఉంటుంది. నవరత్న కంపెనీ అయిన హెచ్‌ఎఎల్ కు 2021-22 ఆర్థిక సంవత్సరానికి క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ కేటాయింపులు శూన్యం. గత సంవత్సరమూ ఇదే పరిస్థితి. కేవలం రానున్న 8 నుంచి 10 ఏళ్ల కాలంలో అత్యాధునిక ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ తేజస్‌కు రూ. 48180 కోట్లు, తేలికపాటి హెలిక్యాప్టర్ల ఉత్పత్తులకు కేటాయించిన నిధులపై ఆధారపడి సంస్థ మనుగడ ఉంటుంది. ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశ పెడుతూ ఆర్థిక శాఖామాత్యులు నిర్మలా సీతారామన్ భవిష్యత్తులో విధానపరమైన నిర్ణయాలలో భాగంగా వ్యూహాత్మక రంగాలైన రక్షణ, అణు, అంతరిక్ష సంస్థలు కూడా ఉంటాయని చెప్పారు. ఈ నేపథ్యంలోనే తాజాగా రక్షణ కేటాయింపులున్నాయి. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫిబ్రవరి 2న బెంగళూరులో ఏరో ఎగ్జిబిషన్ ప్రారంభిస్తూ రానున్న ఏడేళ్ల కాలంలో భారత సైనిక వ్యవస్థ ఆధునీకరణకు సుమారు 9.48 లక్షల కోట్లు (133 బిలియన్ డాలర్లు) వ్యయం చేయనున్నట్లు తెలిపారు. అనగా రానున్న 5 నుంచి 7 సంవత్సరాలలో 41 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలకు, 9 రక్షణ రంగ పరిశ్రమలకు, రక్షణ పరిశోధన విభాగానికి కేటాయింపులు తగ్గిస్తూ పైన తెలిపిన బడా కార్పొరేట్ సంస్థలకు అన్ని రకాల యుద్ధ పరికరాలను ఉత్పత్తి చేయడానికి ప్రోత్సాహకాలిచ్చే విధానపరమైన నిర్ణయంతో మోడీ ప్రభుత్వం ముందుకు పయనిస్తున్నదన్న మాట. నేరుగా వంద శాతం ఎఫ్‌డిఐ లు ఈ ప్రయివేటు కంపెనీలలో పెట్టుబడులు పెడతాయి. 41 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను కార్పొరేట్ సంస్థలుగా మార్చాలని విధానపరమైన నిర్ణయం జరిగింది. ఉద్యోగ సంఘాల ఐక్య ఉద్యమాల వల్ల అమలుకు జాప్యం జరుగుతున్నది. మొదట్లో 'మేకిన్ ఇండియా' తాజాగా 'ఆత్మనిర్భర్ భారత్' పేరున మొత్తం రక్షణ ఆయుధ ఉత్పత్తులను ఈ బడా కార్పొరేటు సంస్థలకు ధారాదత్తం చేయాలని మోడీ ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. ఈ వెలుగులోనే గత రెండేళ్ల బడ్జెట్ కేటాయింపులు, చేసిన ఖర్చు పరిశీలించాలి. 'ఆత్మనిర్భర్ భారత్' అంటే విదేశీ ప్రత్యక్ష నిధులు నూరు శాతం ప్రయివేటీకరణ దిశగా పయనిస్తూ స్వావలంభనకు, దేశీయ ఉత్పత్తులకు తిలోదకాలు ఇవ్వడమేనా? 'ఆత్మనిర్భర్ భారత్' అంటే, భారత రక్షణ విధానమంటే, అమెరికా కనుసన్నలలో అమెరికాతో కుదుర్చుకున్న వ్యూహాత్మక భాగస్వామ్య మేనా? 'ఆత్మనిర్భర్ భారత్' పేరిట విదేశీ బహుళజాతి రక్షణ ఉత్పత్తి సంస్థలకు బార్లా దర్వాజ కులాయించి రక్షణ బడ్జెట్ లను దోచిపెట్టడమేనా? 'ఆత్మనిర్భర్ భారత్' అంటే 41 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు, 9 రక్షణ రంగ పరిశ్రమలు 52 డిఆర్‌డిఓ ల్యాబొరేటరీలను కాదని మొత్తం రక్షణ ఉత్పత్తులను దేశీయ బడా కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పడమేనా? ఈ విధానాలను దేశభక్తియుతమైన మన ప్రజలు ప్రతిఘటించాలి.


సంధ్య అల్పిత...

## మాతృక

అక్షరానికి హృదయ కవాటం
తల్లి తనం వుంటే
అది కలేకూరి కవిత్వం.
కలేకూరిని అంతటి హైఫర్బోల్ ను చేసింది
అతని దళిత ఉద్యమ నిబద్ధతే!
'వాడ'కొకడు వున్నట్టు...
దళిత కవిత్వానికి
దిశా నిర్దేశం కలేకూరి.
సమగ్ర సంగ్రామంగా ఎదిగిన కంచికచర్ల గడ్డ-
ప్రకృతి తీరికగా కూర్చుని
'ధిక్కారాన్ని'ధట్టించి,ఏరికూర్చి కుక్కిన మట్టిబిడ్డ.
నా లైఫ్ స్టైల్
కలేకూరే!
దళిత సామాజిక రంగాలన్నింటికీ
కలేకూరి ప్రసాద్
ఒక్కడే
స్ఫూర్తి ప్రధాత!

సరిశాసి,
కంచికచర్ల, సెల్ :6304664725,

## తన్నుకొస్తున్న దు:ఖం



అన్నం తిందామని
కంచం ముందు కూర్చున్నప్పుడల్లా
తెలియకుండానే
దు:ఖం తన్నుకొస్తోంది!

కంచంలో ఉండాల్సిన అన్నం మెతుకులు
ఎక్కడికో ఎగిరి పోయి
దానికి బదులు
మొన తేలిన మేకులు కనిపిస్తుంటే
కన్నీళ్లు రాక ఆనంద బాష్పాలస్తాయా?

...అ

**Sandhya Alipta's కవితలు శీర్షికలో ఇక పై అన్ని కవితల ప్రచురణ కొనసాగుతుంది.**

**"మనసు దాచిన పదాలు" శ్రీర్షికకు అందిన కవితలకు కాంప్లిమెంట్స్ పంపబడును. మీ పూర్తి చిరునామా sandhya.n.ipr @gmail.com కు పంపవలెను.**

# కరోనా నేర్పిన కొత్త పాఠాలు

## మనుషుల్ని కాపాడటం దేవుళ్ళకు, దైవాంశ సంభూతులు అనుకునేవారికి సాధ్యం కాదు..!

కరోనా ధాటికి తట్టుకోలేక అన్ని మతాల అందరు దేవుళ్ళు పారిపోయారు. యుద్ధంలో ఓడిపోయిన - ఎవరికీ ఉపయోగపడని ఆ దైవ భావనని ఇంకా నిలుపుకోవడం ఎందుకూ? మనకు నిజంగా సహాయ పడ్డవారికి కృతజ్ఞతలు చెప్పుకుందాం. మన విలువ పెరుగుతుంది. నిరంతరం మానవ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న శాస్త్రవేత్తల్ని గౌరవించుకుందాం. అలాగే వ్యాపారానికి దూరంగా ఉంటూ, సేవా భావంతో పని చేసే ఇతర వృత్తుల వారినందరినీ గుర్తిద్దాం. ఒకరకంగా కరోనా హేతువాదాన్ని తట్టి లేపింది. లేకపోతే మతం, భక్తి, పూజ, ప్రేయర్లు, నమాజులు అన్నీ ఎందుకు పనిచేయలేదూ? అవన్నీ బతుకుదెరువు కోసం మార్గాలు - ఆత్మవంచనలు - నటనలు అని తేలిపోయింది! మత విశ్వాసాన్ని మంచి ప్రవర్తనగా అనుకోగూడదు. ఎందుకంటే మత విశ్వాసానికీ నైతికతకు సంబంధం లేదు. మంచి ప్రవర్తనకు నైతికతకూ గట్టి సంబంధం ఉంటుంది. మత విశ్వాసకులే అనేక అనైతిక కార్యకలాపాలకు పూనుకుంటున్నది మనం ప్రతక్షంగా చూస్తున్నాం! నువ్వు మంచి వ్యక్తివా కాదా? అనేది నీ మత విశ్వాసం మీదనో, నీ స్థాయి మీదనో, నీ సంస్కృతీ సాంప్రదాయాల మీదనో, నీ చర్మం రంగు మీదనో, రాజకీయ ధోరణి మీదనో ఆధారపడి ఉండదు. అది కేవలం నువ్వు ఇతర మనుషుల్ని ఎలా చూస్తావు, వారితో ఎలా వ్యవహరిస్తావనే దాని మీద ఆధారపడి ఉంటుంది.

ప్రపంచంలో దయాళువులకు కొదవలేదు. సినీ నటులు సోనూ సూద్, ప్రకాశ్‌రాజ్‌లు తెర మీద విలన్లు. కానీ నిజ జీవితంలో హీరోల్లాగా ప్రవర్తించారు. కొందరు సూపర్‌స్టార్లు మాత్రం ఇంట్లో దోశలు వేస్తూనో, చెట్లకు నీళ్ళు పెడుతూనో కాలక్షేపం చేశారు. ఉన్నవాళ్ళు రూ.కోట్లలో విరాళాలు ప్రకటిస్తే, కొందరు సామాన్యులు వెలకట్టలేని దాతృత్వం ప్రదర్శించారు. ఆస్పత్రులలో ఇంటెన్సివ్ కేర్‌లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి, ఇంటికొచ్చి వంటలు చేసి వలస కార్మికుల ఆకలి బాధ తీర్చిన వారున్నారు. ఎందరో దయార్ద్ర హృదయలు, ఎన్నో సామాజిక సంస్థలు కుల, మత, ప్రాంతీయ బేధాలు చూడకుండా కరోనా లాక్‌డౌన్ సమయంలో ఆహారం అందించడం మన చూశాం. రాజకీయాలకు అతీతంగా మనిషిలోని మానవత్వవేమ గెలచి నిలిచింది.

పరిశుభ్రత - ఆరోగ్యాల ప్రాముఖ్యం తెలిసి వచ్చింది

చేతులు కడుక్కుంటూ ఉండటం, సానిటైజర్లు వాడుతూ ఉండటం మామూలైపోయింది. ఇమ్యూనిటీ గురించిన అవగాహన, విటమిన్ల పరిజ్ఞానం పెరిగింది. జీవ-వైద్య శాస్త్రాల ప్రాముఖ్యం తెలిసొచ్చింది. ఉన్న ఫళాన ఆక్సీ మీటర్ల వాడకం పెరిగింది. గోరు వెచ్చని నీరు తాగడం, అనవసరంగా బయటికి వెళ్ళకుండా ఇళ్లల్లోనే ఉండటం మనకు అలవాటైంది.

జంతుప్రదర్శనశాలల్లో జంతువులు ఎలాంటి బాధను అనుభవిస్తాయో అర్థమయ్యింది.

స్వేచ్ఛగా అడవుల్లో తిరిగే జంతువులు, మనుషుల వినోదం కోసం బందీలై, ముక్కుతూ మూల్గుతూ జంతు ప్రదర్శనశాలల్లో ఎలా కాలం గడుపుతాయో, హౌస్ అరెస్టయిన నాయకులు ఎలాంటి జీవితం గడపాల్సి వస్తుందో.. ప్రపంచ వ్యాప్తంగా సామాన్య పౌరులు కూడా అలాంటి బాధను, వేదనను అనుభవించాల్సి వచ్చింది. ప్రజల ప్రాణాలు కాపాడటానికి ప్రభుత్వాలు లాక్‌డౌన్లు ప్రకటించినా.. ఆ లాక్‌డౌన్లు ఎన్నో ఇతర రంగాల మీద ప్రభావం చూపాయి. పరిస్థితుల్ని ఎదుర్కొని, తట్టుకోలేని పిల్లల్లో, వద్ధుల్లో ఎన్నో మానసిక సమస్యలు తలెత్తాయి. మానవ సంబంధాలకు విఘాతం కలిగింది. కొత్త జీవన విధానాలు అలవరుచుకోవాల్సి వచ్చింది.

మనిషి తన శాస్త్ర సాంకేతికాభివృద్ధిని చూసి విర్రవీగకూడదు. ఇంకా సాధించాల్సింది చాలా వుంది.

కోవిడ్-19కు వ్యాక్సిన్లు వచ్చినా, అవి నూటికి నూరు పాళ్ళు విజయవంతంగా పని చేస్తున్నాయన్న విషయం ఇంకా తేలలేదు.

మనిషి తప్పులు చేస్తే, గుర్తించుకుని వెంటనే సరిదిద్దుకోవాల్సింది కూడా మళ్ళీ మనిషేనన్నది రుజువైంది.

శాస్త్రవేత్తలయినా, మందుల కంపెనీ వారైనా, డాక్టర్లయినా, పారామెడికల్ సిబ్బందయినా, సఫాయి కార్మికులయినా, పోలీసులయినా.. శ్రమించి పని చేసేవారే 'హీరో'లవుతారు. అసమర్థతతో తప్పుడు నిర్ణయాలు తీసుకునే వారు కీలక స్థానాల్లో వున్నా జనం దృష్టిలో వారు 'జీరో'లే!

ఐ.టి సెల్ పెట్టి వేలాదిమందితో అబద్ధాలు ప్రచారం చేయించినంత మాత్రాన ప్రజల్ని విడదీయడం ఏ ప్రభుత్వానికీ చేతకాదు. ఇతర దేశాల నుంచి ముస్లింలు రావడం



వల్లనే ఇండియాలో కరోనా వ్యాపించిందన్న అబద్ధం ఏమైంది? పౌరసత్వ చట్టానికీ, ఇటీవల నూతన రైతు చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన వారి గురించి.. ఎన్నెన్ని అబద్ధాలు ప్రచారం చేశారు? కుల మత ప్రాంతీయ భేదాలతో దేశ ప్రజలు విడిపోలేదే? ఐకమత్యంగానే ఉన్నారు.

ప్రభుత్వపు ఆనాలోచిత నిర్ణయాల్ని తిప్పికొట్టారు.

డార్విన్ చెప్పిన 'మనుగడ కోసం పోరాటం' ఎలాగో నిజ జీవితంలో ప్రత్యక్షంగా చూశాం.

కాలి నడకన వలస కార్మికులు వేలాది కిలోమీటర్లు ప్రయాణించడం, దేశవ్యాప్తంగా షాహీన్‌బాగ్‌లు, సింగూ సరిహద్దులో పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రైతుల ఆందోళనలు తాజా ఉదాహరణలు. ఇవన్నీ కరోనా రాక ముందు, వచ్చిన తర్వాతా జరిగినవే! ఊపిరి వదిలి, ఊపిరి తీసుకోవడంలో ఒక సంఘర్షణ ఉంది. అడుగు తీసి, అడుగేయడంలో ఒక పోరాటం ఉంది!

ప్రేక్షక పాత్ర వహించిన ప్రభుత్వాధినేతల వల్ల ఏమీ జరగదని తేలిపోయింది.

రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ రాష్ట్రాలలో కోవిడ్-19 చర్యలు తీసుకున్నారు. వారితో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్‌లు జరపడం తప్ప, ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ చేసిందేమీ లేదు. నిధులిచ్చిందీ లేదు. ప్రోత్సహించిందీ లేదు. రెండు వ్యాక్సిన్లు బయటికి రాగానే 'మానవత్వ పరిరక్షణలో భారత్ ఒకటి కాదు, రెండు వ్యాక్సిన్లు ప్రపంచానికి అందిస్తోంది' అని గొప్పగా చెప్పుకున్న ఈ దేశ నాయకుడు, వైజ్ఞానిక పరిశోధనాశాలలకు ఇవ్వాల్సిన నిధుల్లో ఎందుకు కోత విధించారు? వ్యాక్సిన్లు బయటికి రావడంలో శాస్త్రజ్ఞుల కృషి ఎంతో ఉంది. నిరంతరాయంగా ఆ ఇనిస్టిట్యూట్‌లు వ్యాక్సిన్లు కనిపెడుతూనే వున్నాయి. వాటిని ప్రోత్సహించడంలో దేశ నాయకుడి పాత్ర గానీ, కేంద్ర ప్రభుత్వ పాత్రగానీ ఏమీ లేదు. వారి వారి దేశాల్లో ట్రంప్, బోల్సోనారోల విధానాలూ ఇలాంటివే!

భక్తి, ఆధ్యాత్మికత, భజనలు, పూజలు అన్నీ వ్యర్థం! వివేకంతో మసలుకోవడమే ముఖ్యం...

నిజమే! అందుకే జనం వీటిని పక్కన పెట్టి, ఇమ్యూనిటీ పెంచుకోవడం గురించి తెలుసుకుంటున్నారు. నిన్నటి దాకా ఎవరికీ తెలియని 'ఆక్సీ మీటర్' ఇప్పుడు ప్రతి ఇంట్లో ఉంటోంది. మదనపల్లెలో అత్యున్నత విద్యావంతులైన తల్లిదండ్రులే విద్యావంతులైన స్వంత కూతుళ్లని చంపుకున్నారు. పైగా వారు బతికి, తిరిగొస్తారని నమ్ముతున్నారు. ఇలాంటి విషయాల్ని అనవ్యాంచుకునే ప్రజలు...నిజం వైపు, వాస్తవం వైపు మొగ్గు చూపుతున్నారు.

ప్రమాదం కరోనా వల్ల ఎక్కువ జరుగుతోందా? లేక మనిషి వల్లనా అనేది ఇంకా తేలలేదు.

కరోనానే మొదటిది కాదు. చివరిదీ కాదు. కానీ, భ్రమల్లో బతికే మనుషుల వల్ల ఎక్కువ ప్రమాదం జరుగుతోంది. సత్వరం దాన్ని ఆపాలి!

## శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులుగా రేపు కురువెళ్ల కృష్ణ ప్రమాణ స్వీకారం




మధిర, ఫిబ్రవరి 20 (ప్రజాపాలన) : మధిర శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులుగా కురువెళ్ల కృష్ణ రేపు ఉదయం 10:30 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ బొగ్గవరపు దయానంద, పసురా గ్రూప్స్ ఆఫ్ చైర్మన్ పబ్బతి వెంకట మోహన్, భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరు కృష్ణమూర్తి, ఖమ్మం, వైరా వర్తక సంఘం అధ్యక్షులు చిన్ని కృష్ణారావు, వనమా విశ్వేశ్వరరావు, ఖమ్మం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, మధిర శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం శాశ్వత గౌరవాధ్యక్షులు రంగా వెంకటేశ్వర్లు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సోదరులు హాజరై విజయవంతం చేయవలసిందిగా నిర్వాహకులు తెలిపారు.

## సభ్యత్వ నమోదు ప్రారంభించి నూకల నరేష్ రెడ్డి

**నియోజకవర్గం లో లక్షా సభ్యత్వ మే లక్ష్యంగా పని చేయాలి కందాల..**



పాలేరు ఫిబ్రవరి 20 ప్రజాపాలన :ఖమ్మం జిల్లా కూసుమంచి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఉమ్మడి జిల్లాల పార్టీ ఇంచార్జ్ నూకల నరేష్ రెడ్డి,ఈరోజు కుసుమంచి నందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి గారికి సభ్యత్వాన్ని అందజేశారులి ఈసందర్భంగా నియోజకవర్గ సభ్యత్వ బాధ్యతలను ఎమ్మెల్యే కి అప్పగించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో అంతా భాగస్వాములు కావాలని కోరారు.రెండు,మూడు రోజుల్లో పుస్తకాలను తిరిగి ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ ఎర్నేని బాబు కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరుశురామ్ నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య, నేలకొండపల్లి పిఏసిఎస్. అధ్యక్షుడు. కోటి సైదా రెడ్డి, నెల్లూరి లీలా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా తెరాస పార్టీ సభ్యత్వం నమోదు



సారంగాపూర్, ఫిబ్రవరి 20 (ప్రజాపాలన): సారంగాపూర్ మండలం కోనాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యత్వం విస్తృతంగా నాయకులు నమోదు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోల జమునశ్రీనివాస్ జడ్పీటిసి మేడిపల్లి మనోహర్ రెడ్డి మండల తెరాస అధ్యక్షుడు గుర్రాల రాజెందర్ రెడ్డి వైస్ ఎంపీపీ సోల్లు సురేందర్ మాజీ సర్పంచులు తోడేటి శేఖర్ లింగన్న తెరాస నేతలు అశోక్ గోపాల్ రాజిరెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల్లో జాతీయ సమైక్యత పెంపునకు ఏక్ భారత్ శ్రేష్ట భారత్

వెల్గటూర్, ఫిబ్రవరి 20 (ప్రజాపాలన) : విద్యార్థులలో జాతీయ సమైక్యతను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం దోహదపడుతుందని మండల ఇన్చార్జ్ కె అనిత పేర్కొన్నారు. శనివారం వెల్గటూర్ మండలంలోని పలు ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఇందులో భాగంగా హర్యానా భాగస్వామి రాష్ట్రంగా అక్కడి సంస్కృతులు, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, చారిత్రక ప్రదేశాలు, తదితర అంశాలను తెలుసుకునేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారని పేర్కొన్నారు. విద్యార్థులు దీన్ని సద్వినియోగ పరచుకుని జాతీయ సమైక్యతను పెంచేందుకు తోడ్పడాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పావని, ఉపాధ్యాయులు కే జ్యోతి, రజనీ ప్రియదర్శిని, సి ఆర్ పి రాజా రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరూ.. క్రీడలను ప్రోత్సహించాలి

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 ( ప్రజాపాలన ) : ముద్రణ, దృశ్య ప్రదర్శన ప్రసార మాధ్యమాల ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలు అభినందనీయమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కొనియాడారు. శనివారం జిల్లా కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్‌లో ముద్రణ, దృశ్య ప్రదర్శన ప్రసార మాధ్యమాల ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఆటల వల్ల శరీరం చురుగ్గా ఉంటుందని ఆటల్లోని సహజ వ్యాయామం వల్ల శరీరం బాగా ఎదిగి రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. మనిషి శారీరకంగా ఆరోగ్యంగా ఉంటేనే మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. శారీరక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. వీలైనంత వరకు ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని కోరారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి పేట్ పిఏసిఎస్ చైర్మన్ మాసనగారి ముత్యం రెడ్డి, ఏఎంసి చైర్మన్ పాపగారి విజయ్ కుమార్, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్ళపల్లి రమేష్ కుమార్, కౌన్సిలర్ చిట్యాల అనంత్ రెడ్డి, పట్టణ కోశాధికారి మాలె లక్ష్మణ్, నాయకులు సుభాన్ రెడ్డి, గిరీష్ కొఠారి, షఫీ, తేజ, ఫారూక్, ముద్రణ, దృశ్య ప్రసార మాధ్యమాల ఫ్రెండ్లీ క్రికెట్ ఆటగాళ్ళు, విలేఖరుల బృందం తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎన్నికలకు మౌళిక వసతులను కల్పించాలి:జిల్లా కలెక్టర్ పౌసుమి బసు





వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 ( ప్రజాపాలన ) : పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పౌసుమి బసు ఈరోజు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్ ల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వికారాబాద్ పట్టణంలో మొత్తం ఏడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో (5), సంఘం లక్ష్మి బాయి పాఠశాలలో (2) పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాలలోనే డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్ లు ఏర్పాటు చేయాలని జిల్లా సహాయ ఎన్నికల అధికారి మోతిలాల్ కు సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద కోవిడ్ నిబంధనలు తప్పకుండా అమలు చేయాలన్నారు. అవసరమైన మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం రామయ్యగూడ, కంచర్లగడ్డ వద్ద గల మున్సిపల్ పార్కులో ఏర్పాటు చేసిన హరితహారం నర్సరీని, డిఆర్సి సెంటర్ ను పరిశీలించారు. నర్సరీలో దాదాపు 1.60 లక్షల రకరకాల మొక్కలు పెంచడాన్ని పరిశీలించారు. అవసరమైన మొక్కలు హరితహారం కొరకు సిద్ధం చేయాలన్నారు. మొత్తం విత్తిన మొక్కల వివరాలు తెలిపే రిజిస్టర్ ను నిర్వహించాలని సూచించారు. పార్కులోని పరిసరాలను పరిశీలించి అవసరమైన పారిశుధ్య పనులను చేపట్టి సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ఇందులో ఒక మరుగుదొడ్డి నిర్మించాలని కోరారు. అలాగే స్థానిక మారుతినగర్, కమలానగర్ మున్సిపల్ పార్కులను కలెక్టర్ పరిశీలించారు. ఈ రెండు పార్కులను ప్రజల ఉపయోగార్థం అభివృద్ధి చేయాలన్నారు. ఇందులో బ్యాట్మింటన్ కోర్టు, వాకింగ్ ట్రాక్ అందమైన మొక్కలు నాటాలని, అందమైన బెంచీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కులను సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. బస్సు స్టేషన్ కూడలి వద్ద నిర్మాణంలో ఉన్న మున్సిపల్ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణపు పనులను పరోశీలించారు. కోటి రూపాయలతో నిర్మిస్తున్న అదనపు నిర్మాణపు పనులను పరిశీలించి మార్చి మసాంతం వరకు పూర్తి చేయాలనీ తెలిపారు. కాంప్లెక్స్ వద్ద అవరమైన పార్కింగ్ స్థలం ఏర్పాట్లు చేయాలని కోరారు. స్ట్రీట్ వెండర్ లు రోడ్లపై పండ్లు అమ్ముకొనే వారి కోసం నిర్మాణంలో ఉన్న షల్టర్లను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. బస్సు స్టేషన్ కూడలి వద్ద రోడ్డుకు ఇరువైపులా గల మురికి కాలువలు పరిశీలించారు. పేరుకుపోయిన ప్లాస్టిక్ చెత్తను వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. పారిశుధ్య పనులు అప్పటి కప్పుడే ప్రారంభించారు. సంబంధిత దుకాణాల యజమానులు చెత్తను మురికి కాలువలలో వేయనందున వారికి పెనాల్టీ వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, మున్సిపల్ కమీషనర్ భోగేశ్వరులు, మున్సిపల్ ఏ. ఇ. రాయుడు, కౌన్సిలర్ లు అనంత్ రెడ్డి, సురేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం

**జగిత్యాల జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలి – డి.ఈ.ఓ జగన్ మోహన్ రెడ్డి**





కోరుట్ల, ఫిబ్రవరి 20 (ప్రజాపాలన): కోరుట్ల జివిఎస్ గార్డెన్ లో కోరుట్ల, మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మేడిపల్లి, కథలపూర్ 6మండలాల ఉన్నత, కస్తూరిబా గాంధీ, ఆదర్శ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జగిత్యాల జిల్లా విద్యాధికారి డా.బి.జగన్మోహన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తూ ఫలితాల్లో జగిత్యాల జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండేవిదంగా కృషి చేయాలని అన్నారు. అకాడమిక్ క్యాలెండర్ పై పలు సూచనలు చేశారు ఇంటింటా. చదువుల పంట వాట్సప్ నెం. 8595524405 ను ప్రతి విద్యార్థికిచే రిజిస్ట్రేషన్ చేయించాలని కోవిడ్-19 నియమ నిబంధనల ప్రకారం తరగతులు నిర్వహించాలని మరియు పలు అంశాలపై సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు ఎస్.బాలకిషన్, టి.ఆనందం, మండల విద్యాధికారు లు బి.ఆనంద రావు ,యం.గంగా ధర్, మరియు ఆరు మండలాల ప్రధాన ఉపాధ్యాయులు, సి.ఆర్.పి లు పాల్గొన్నారు.

## క్యాంటీన్ లో మిత్రులు



హైదరాబాద్ ఫిబ్రవరి 19 (ప్రజాపాలన): హైదరాబాద్ తెలంగాణ భవన్ (టీఆరెస్ పార్టీ కార్యాలయం) క్యాంటీన్ లో మిత్రులు,పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వెంకటేష్ తో కలిసి భోజనము చేసిన చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్.

### ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకోవాలి:ఎమ్మెల్సీ




వలిగొండ ప్రజాపాలన : ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ ఎలిమినేటి క్రిష్ణారెడ్డి అన్నారు.శనివారం మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తన ఎమ్మెల్సీ నిధుల నుండి మండల వ్యాప్తంగా 1 కోటి 13 లక్షల నిధులు కేటాయించి 4 సంవత్సరాలు పూర్తి అయిన ఇప్పటివరకు కమ్యూనిటి హాళ్ళ నిర్మాణం చేయక పోవడంపై పంచాయతీ అధికారులు,సర్పంచులపై ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు.సిసి రోడ్ల నిర్మాణం,డ్రైనేజీల నిర్మాణం పూర్తి చేస్తారు కానీ కమ్యూనిటీ హాళ్లు ఎందుకు పూర్తిచేయడం లేదో అధికారులు సమాధానం చెప్పాలని ఆయన అధికారులను నిలదీశారు.వీలైనంత తొందరగా కమ్యూనిటీ హాళ్లు పూర్తి చేయాలని అన్నారు.సమావేశానికి హాజరైన అధికారులు తమతమ శాఖల వారీగా నివేదికలను చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్ రాజు,జెడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి,వైస్ఎంపిపి బాతరాజు ఉమా బాలనర్సింహ,మార్కెట్ కమిటీ చైర్మన్ కూనపురి కవిత రాములు,అరూర్ పిఏసిఎస్ చైర్మన్ చిట్టెడి వెంకట్ రాంరెడ్డి,ఎంపిడిఓ గీతారెడ్డి,తహశీల్దార్ నాగలక్ష్మి,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జోరుగా కొనసాగుతున్న టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు

వలిగొండ ప్రజాపాలన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఓ ఉప్పెనలా కోనసాగుతుందని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి అన్నారు.శనివారంమండలంలోని సుంకిశాల,వెల్వర్తి గ్రామాలలో ఆయన పార్టీ కార్యకర్తలకు సభ్యత్వాలు అందజేసి మాట్లాడుతూ గ్రామాలలో గడప గడపకు తిరిగి ప్రతిఒక్కరికి సభ్యత్వాలు అందజేస్తున్నామని,రాష్ట్రంలో పేదప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సభ్యత్వాలు స్వచ్ఛందంగా పొందుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో చెరుకు శివయ్య,మెట్టు కొండల్ రెడ్డి,బాలకృష్ణ,రాగీరు మల్లేశం,కలుకూరి రాములు,చెవ్వ వెంకటేశం,సత్యనారాయణ,పిట్టల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# వికారాబాద్ జిల్లా 12 ఓవర్ల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 ( ప్రజాపాలన ) : ముద్రణ, దృశ్య ప్రదర్శన ప్రసార మాధ్యమాల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ శనివారం బ్లాక్ గ్రౌండలో ప్రారంభమయ్యింది. 12 ఓవర్ల పరిమిత ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ప్రారంభాని కంటే ముందుగా జిల్లా అక్రిడేషన్ సభ్యుడు ఆంధ్రజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆర్ఎం గిరీశ్వర స్వామి ముద్రణ టీమ్ నాయకుడు ఈనాడు జిల్లా స్టాఫర్ దామోదర్, దృశ్య ప్రదర్శన ప్రసార మాధ్యమాల టీమ్ నాయకుడు 6 టివి జిల్లా స్టాఫర్ సంతోష్ ల సమక్షంలో టాస్ వేయగా ముద్రణ టీమ్ టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకుంది. ముద్రణ టీమ్ బ్యాటింగ్ లో మొదటి వికెట్ గా కోటపల్లి మండల ఆంధ్రప్రభ రిపోర్టర్ సిద్ధును సందీప్ రనౌట్ చేశాడు. రెండవ వికెట్ గా ఆంధ్రజ్యోతి ఆర్ సి మహేష్ ను సందీప్ బౌల్డ్ చేశాడు. మూడవ వికెట్ గా బషీరాబాద్ సూర్య రిపోర్టర్ పాషను సందీప్ బౌల్డ్ చేశాడు. నాల్గవ వికెట్ గా ముద్రణ టీమ్ నాయకుడు దామోదర్ రనౌట్ గా పెవిలియన్ చేరాడు. ఐదవ వికెట్ గా సాక్షి అడ్వటైజర్ జాకీర్ రనౌట్ గా వెనుతిరిగాడు. 12 ఓవర్లలో ముద్రణ టీమ్ 85 పరుగులు చేసి దృశ్య ప్రదర్శన ప్రసార మాధ్యమ టీమ్ కు లక్ష్యం నిర్దేశించారు. దృశ్య ప్రదర్శన ప్రసార మధ్యమాల టీమ్ బ్యాటింగ్ ప్రారంభించగా మొదటి వికెట్ గా స్టూడియో ఎన్ రిపోర్టర్ క్రాంతి రనౌట్ గా పెవిలియన్ చేరారు. రెండవ వికెట్ గా 6 టివి జిల్లా స్టాఫర్ సంతోష్ హిట్ వికెట్ గా చరిత్ర సృష్టించారు. మూడవ వికెట్ గా కెపిని మహేష్ బౌల్ చేయగా దామోదర్ క్యాచ్ పట్టాడు. నాల్గవ వికెట్ గా సందీప్ ను ఈనాడు రిపోర్టర్ నర్సిములు బౌల్ చేయగా సిద్ధు క్యాచ్ పట్టాడు. ఐదవ వికెట్ గా వన్ టివి రిపోర్టర్ దుర్గా ప్రసాద్ ను సిద్దు బౌల్ చేయగా దామోదర్ క్యాచ్ పట్టాడు. ఆరవ వికెట్ గా ఈనాడు మురళిని సిద్ధు బౌల్డ్ చేశాడు. ఏడవ వికెట్ గా మెట్రో చానల్ రిపోర్టర్ కరుణాకర్ ను వికెట్ కీపర్ నర్సిములు రనౌట్ చేశాడు. 85 పరుగుల లక్ష్యాన్ని దృశ్య ప్రదర్శన ప్రసార మధ్యమాల టీమ్ ఛేదించి విజయం సాధించింది. అనంతగిరి చానల్ శంకర్ వీడియో గ్రాఫర్ గా పని చేశాడు. కామెంటేటర్లుగా నమస్తే తెలంగాణ ఆర్ సి రిపోర్టర్ ఎన్కతల రవి, కొత్తపల్లి శ్రీధర్ తదితర విలేఖరులు పాల్గొన్నారు. ఉత్తమ బ్యాట్స్ మెన్ ఈనాడు టివి చానల్ రిపోర్టర్ మురళి, ఉత్తమ బౌలర్లు సందీప్, పాషలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వజిల్లా సీనియర్ రిపోర్టర్లు జ్యోతి రిపోర్టర్ ఆనంద్, టివి టివి 5 నాగరాజు, టివి 9 బస్వరాజ్, ఐ న్యూస్ రాంచందర్, సాక్షి మహేందర్ తదితర రిపోర్టర్లు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా అంగన్వాడీ కేంద్రాల పనితీరు




మధిర, ఫిబ్రవరి 20 (ప్రజాపాలన) : సమయపాలన లేని అంగన్వాడి సెంటర్లలిఊరు ఒక చోట ఉద్యోగం ఒక చోట అన్న సామెతగా మధిర మండల పరిధిలోని అంగన్వాడీ కొన్ని కేంద్రాలు పనితీరు అస్తవ్యస్తంగా ఉంది కరోనా నిబంధనలతో పిల్లలు రారు, టీచరు రాదు . కొన్ని సెంటర్లో ఆయమ్మ లు మాత్రమే ఉంటున్నారు. కొన్ని సెంటర్లో పట్టుమని పది మంది పిల్లలు కూడా లేని పరిస్థితి స్థానికంగా ఉండవలసిన అంగన్వాడీ టీచర్స్ ఇతర ప్రాంతాల్లో ఉ ండటంవల్ల సమయానికి అంగన్వాడీ కేంద్రాల్లో ఉండలేకపోతున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. అంగన్వాడి కేంద్రాల నుండి అందించే గుడ్లు ,పప్పు ,బియ్యం నాణ్యత లేదని ఆరోపిస్తున్నారు . దీనిపై ఐ సి డి ఎస్ సూపర్వైజర్ స్పందించ లేకపోవటం గమనార్హం. ఇకనైనా స్పందించి అలసత్వం చూపితే అంగన్వాడీ కేంద్రాల పై చర్య తీసుకోవాలి.

## వృద్ధ వికలాంగులకు సాయం చేసిన రెస్క్యూ టీం



మధిర, ఫిబ్రవరి 20 (ప్రజాపాలన) : మధిరలో... దెందుకూరు గ్రామానికి చెందిన వృద్ధ వికలాంగులు అనేక సమస్యలతో బాధపడుతూ ఉండగా. మధిర రెస్క్యూ టీం వారి పరిస్థితి గమనించి మొదటిగా లక్ష్మీ నరసమ్మ ను ఖమ్మం తీసుకొని వెళ్లి కృత్రిమ కాలును ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే వారికి తినడానికి 25 కేజీల బియ్యం నిత్యావసర సరుకులు అందజేశారు. రోటరీ క్లబ్ సభ్యులు రామకృష్ణ గారు ఖమ్మం. సత్యమార్గం సర్వీస్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ శ్రీ లక్ష్మి గారి ఆర్థిక సహాయంతో.. లక్ష్మీ నరసమ్మ కు కృత్రిమ కాలు ఏర్పాటు చేయడం జరిగింది.. కార్యక్రమంలో మధిర రెస్క్యూ టీం డైరెక్టర్ దోర్నాల రామకృష్ణ .నిస్సి హరిని పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల,మధిరను సందర్శించిన కళాశాల విద్యాశాఖ బృందం



మధిర, ఫిబ్రవరి 20 (ప్రజాపాలన) : ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర ను కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ రాజేంద్ర సింగ్ ఆధ్వర్యంలో ముగ్గురు స భ్యుల బృందం దర్శించి కళాశాల లోని అన్ని విభాగాలను తనిఖీ చేశారు.కళాశాల పనితీరు పట్ల బృందం సంతృప్తిని వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమం లో భాగంగా జాయింట్ డైరెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ డిగ్రీ కళశాలల్లో మెరుగైన విద్యాబోధన ఉంటుందని విద్యార్థులకు మంచి అవకాశాలు ఉ ంటాయని తెలియ జేశారు.ఇదే సందర్భంగా కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ మాతృ భాష దినోత్సవం సందర్భంగా ఏర్పటుచేసిన కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.

## పాఠశాలలకి తాళాలు వేసి వ్యక్తిగత పనుల్లో బిజీ బిజీగా గడుపుతున్నా ప్రభుత్వ ఉపాధ్యాయులు




పాలేరు ఫిబ్రవరి 20 ప్రజా పాలన : ఖమ్మం జిల్లా.తిరుమలాయపాలెం మండలం పిల్లలు ఆన్లైన్ క్లాసులో ఇంట్లో ఉంటే... టీచర్స్ కూడా వ్యక్తిగత పనిలో ఇంట్లోనే కరోనా పుణ్యంతో... కాస్తయినా పాఠశాలకు హాజరుకాని ప్రభుత్వ టీచర్లు టీచర్లు తిరుమలాయపాలెం మండల కేంద్రానికి దూరంలో ఉన్న పలు గ్రామాలలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలకి ఏం చక్కగా తాళాలు వేసి వ్యక్తిగత పనుల్లో బిజీ బిజీగా గడుపుతున్నా ప్రభుత్వ ఉపాధ్యాయులు.మండల కేంద్రానికి దూరంగా ఉన్న జల్లెపల్లి, అజ్మీర తండా, తిప్పారెడ్డి గూడెం , ఈ మూడు ప్రభుత్వ పాఠశాలలో ఎక్కడా కనిపించని ప్రభుత్వ టీచర్లు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 50% పాఠశాలలకి హాజరై, గ్రామం లో ఉన్న విద్యార్థులకు ఆన్లైన్ క్లాసులు బోధించే ఈ విషయంలో టీచర్ల జాడే ఇక్కడ కరువుఏది ఏమైనా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యా యుల పనితీరుని పర్యవేక్షణ చేసే చేసే చేసే నాథుడే కరువయ్యారు. ఇప్పటికైనా పై స్థాయి అధికారులు పర్యవేక్షణ చేసి పాఠశాలలో పనిచేసే టీచర్లు సక్రమంగా విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసు కోవాలని గ్రామస్తులు కోరుతున్నారు...

## అన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేశినెనిపాలెం గ్రామంలో ప్రారంభమైన బోరు




మధిర, ఫిబ్రవరి 20 (ప్రజాపాలన) : మధిర నియోజవర్గం, మధిర మండలం లిదేశినెనిపాలెంలి లో గ్రామ పెద్దలు గ్రామ సర్పంచ్ లిఅవుల ఝాన్సి కిరణ్లి ఉపసర్పంచ్ లిపరిటాల రామకృష్ణ గ్రామ ఎస్ సీ సెల్ అధ్యక్షుడు సోమ ఫ్రాన్సిస్, పరిటాల నాగమల్లేశ్వరావు,పరిటాల వినోద్, ఆవుల చిరంజీవి,శాకముడి కృష్ణారావు, కంచం కృష్ణ, మద్రి గోపి,మరియు ఇతర గ్రామ ప్రజలు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా లిఅన్న ఫౌండేషన్ చైర్మన్ మేళం శ్రీనివాస్ యాదవ్ గారి సహకారంతో గ్రామ ప్రజలంతా సంతోషంగా ఉన్నామని తెలియజేశారు.ఈ సందర్భంగా లిఅన్న ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ గారికి ధన్యవాదాలులి తెలియజేశారు.లిగ్రామ సర్పంచ్ ఆవుల ఝాన్సి కిరణ్ మరియు గ్రామ ప్రజలు.

## మధిర సేవా సమితిడాక్టర్ శ్రీ వడ్లమూడి రంగారావు గారు, నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

మధిర, ఫిబ్రవరి 20 (ప్రజాపాలన) : మధిర స్థానిక పశుసంవర్ధక శాఖ హాస్పిటల్ నందు పనిచేస్తున్న గౌరవనీయులు శ్రీ వడ్లమూడి రంగారావు గారు, అసిస్టెంట్ డైరెక్టర్, మధిరలో ఎస్సీ కాలనీకి చెందిన కొమ్ము లచ్చయ్య, పశువుల కాపరిగా జీవిస్తూ, గత కొంత కాలం నుండి భార్యా భర్తల, ఆరోగ్య స్థితి బాగా లేనందువలన వయోభారంతో, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి మందుల ఖర్చుల నిమిత్తం వెయ్యి రూపాయలు అందచేయనైనది.కార్యక్రమంలో మధిర సేవా సమితి కోశాధికారి యర్రా లక్ష్మణ్, డాక్టర్ రంగారావు గారికి సేవా సమితి ద్వారా ధన్యవాదాలు తెలిపారు. రిటైర్డ్ సూపర్డెంట్ కొంకా నరసింహారావు గారు, రఫీ అహ్మద్, కొండలరావు, ఉపేందర్, స్టాఫ్, సొందుమియ పాల్గొన్నారు



## న్యాయవాద దంపతుల హత్య - న్యాయవ్యవస్థకే తీరని మచ్చ

**– ఉమ్మడి మెదక్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు తెనుగు నరసింహులు**



శేరిలింగంపల్లి , ప్రజాపాలన : తెలంగాణ రాష్ట్రం లో ఇద్దరు హైకోర్టు న్యాయవాద దంపతులను అత్యంత కిరాతకంగా నరికి చంపడం అత్యంత దారుణమని ఉమ్మడి మెదక్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు నరసింహులు అన్నారు. ఇది న్యాయవ్యవస్థకే తీరని మచ్చన్నారు. మంథని మండలం గుంజపడుగ గ్రామానికి చెందిన న్యాయవాద దంపతులు వామనరావు, నాగమణి లు హైదరాబాద్ హైకోర్టులో ప్రాక్టీసు చేస్తున్నారని. తమ గ్రామం నుంచి వారు కారులో హైదరాబాదుకు వెళుతుండగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల వద్ద బుధవారం పట్టపగలు గుర్తు తెలియని వ్యక్తులు దంపతులు ఇద్దరిని పట్టపగలు కారు లోంచి బయటకు లాగి కత్తులతో నరికి చంపేశారన్నారు. న్యాయవాద దంపతులు తమ వృత్తిలో భాగంగా హైకోర్టులో పలువురు రాజకీయ నాయకులు, పోలీసులకు వ్యతిరేకంగా అనేక కేసుల్లో వాదనలు వినిపించడం తో పాటు ఇసుక మాఫియా అక్రమాలపై ధ్వజమెత్తారని, ప్రభుత్వ పథకాల్లో అవినీతి,అక్రమాలపై తరచూ స్పందించడాన్ని జీర్ణించుకోలేని అరాచక వాదులు న్యాయవాద దంపతులు ఇద్దరిని అత్యంత అమానుషంగా హత్య చేయించడం శోచనీయమని. దంపతులు ఇద్దరికి రక్షణ కల్పించ వలసిందిగా హైకోర్టు పోలీసులను ఆదేశించినా వారు నిర్లక్ష్యం వహించడం క్షమించరానిదని, హత్య కేసులో వారిని కూడా బాధ్యులను చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాద దంపతుల జంట హత్యల కేసును సీబీఐ చేత దర్యాప్తు చేయించి దోషులు ఎంతటి వారైనా అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ వేత్తలు, న్యాయ కోవిదులు, దేశవ్యాప్తంగా న్యాయవాదులు, మానవ హక్కుల సంఘాలుసత్వరం స్పందించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉద్యమించాలని, దోషులు అరెస్టయిన తర్వాత వారి తరపున న్యాయవాదులు ఎవరూ కేసును వాదించ వద్దని బీసీ సంఘం అధ్యక్షుడు నరసింహులు కోరారు. ఈ సంఘటనపై తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ హతులైన న్యాయవాద దంపతుల కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియ చేశారు.

## సబ్ జైల్ ను సందర్శించిన జడ్జి



మధిర, ఫిబ్రవరి 20 (ప్రజాపాలన) : మధిర జూనియర్ సివిల్ జడ్జి సబ్ జైల్ ను సందర్శించారు. జైల్లో ఉన్న ఖైదీలతో మాట్లాడి వాళ్ళ కేసు పురోగతి మరియు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖైదీలకు అందుతున్న ఆహార పదార్థాలు మరియు వసతులు సహితం పరిశీలించారు. అనంతరం జైలు అంతా కలియ తిరిగారు. గౌరవ జడ్జీగారు ఖైదీలకు అందుతున్న వసతులపై సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ శ్రీ యన్ ప్రభాకర్ రెడ్డి గారి తో పాటు కోర్టు సిబ్బంది , లీగల్ ఎయిడ్ అడ్వకేట్ రమేష్ , సతీష్ గారు మరియు జైలు సిబ్బంది తదితులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |


## బీరుపూర్ కాంగ్రెస్ మండల్ ప్రెసిడెంట్ గా చేరుపూరి సుభాష్



బీరుపూర్, ఫిబ్రవరి 20 (ప్రజాపాలన): బీరుపూర్ మండలం కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా నర్సింహులపల్లి గ్రామానికి చెందిన చేరుపూరి శుభాష్ ను నియమిస్తూ జగిత్యాల డీసీసీ ప్రెసిడెంట్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నీయమాకపు పత్రన్నీ శుక్రవారం రోజున అందజేశారు. ఉపాధ్యాక్షుడుగా ఏనుగు జోగిరెడ్డి ప్రధాన కార్యదర్శిగా నారపాక కమలార్ ఎన్నికయ్యారు. బీరుపూర్ మండల్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి సహకరించిన ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డికి ఎంపీపీ మసర్తి రమేష్ జడ్పీటిసి పాత పద్మరమేష్ మండలానికి చెందిన కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ ప్రతి ఒక్కరిని కలుపుకొని పార్టీని ముందుకు నడిపిస్తానని కార్యకర్తలకు సుభాష్ భరోసా ఇచ్చారు.

## అన్నదానాన్ని ప్రారంభించిన వర్తక సంఘం అధ్యక్షులు వేముల



మధిర, ఫిబ్రవరి 20 (ప్రజాపాలన) : వర్తక సంఘం వెంకటేశ్వర స్వామి ఆలయంలో దాతల సహకారంతో ఏర్పాటుచేసిన అన్నదానాన్ని వర్తక సంఘం అధ్యక్షులు వేముల తిరుపతిరావు ప్రారంభించారు. ఈ కార్క్రమంలో కపిలవాయి జగన్ మోహన్ రావు,పుల్లఖండం చంద్రశేఖర్ పాల్గొన్నా : శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గొండేల ముత్తయ్య గడ్డం రమేష్, తల్లపురెడ్డి నాగిరెడ్డి కటకం నరసింహారావు ఆవుల శ్రీనివాసరావు తాళ్లూరు కృష్ణ సూరి పాల్గొన్నారు

# విద్యా సంస్థల దోపిడీ షురూ...!



హైదరాబాద్, ఫిబ్రవరి 20 : అసలే కరోనా కాలం. ఆపై పని దొరకని సమయం. ఎలాగో అలాగా కుటుంబాలను నెట్టుకొస్తున్న పేదవర్గాలు, చూసి చూసి ఖర్చుపెడుతున్న మధ్య తరగతి వర్గాలు. ఇప్పుడిప్పుడే పని దొరుకు తుంది. మెల్లమెల్లగా ఆదాయమార్గాలు తెరుచుకుంటున్నాయి. పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమయ్యాయి. 9వ, 10వ తరగతులు ఆపై తరగతులు మొదలైనాయి. ఆన్‌లైన్ లో పాఠాలు అర్థమై, అర్థంకాక విద్యార్థులు ఉత్సాహంగా పాఠశాలలకు, కళాశాలలకు వెళు న్నారు. ఈ విద్యాసంవత్సరంలో మిగిటఉలిన కాలం కేవలం మూడున్నర నెలలే. సరిగ్గా ఇప్పుడే ప్రైవేట్ విద్యాసంస్థలకు బంగారు బాతు దొరికినట్లయింది. సంవత్సరానికి వసూలు చేసే ఫీజులు కేవలం మూడున్నర నెలలకే చెల్లించాలని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అల్టిమేటం జారీ చేస్తున్నారు. ఎందుకని ప్రశ్నిస్తే మేము ఆన్‌లైన్ క్లాసులు చెప్పలేదా? భవనా లకు రెంట్లు చెల్లించలేదా? మీకు అకాడమిక్ ఇయర్‌పూర్తికావడం లేదా? అని తిరిగి ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం 30 శాతం సిలబస్ తగ్గిస్తే, ప్రైవేట్ విద్యాసంస్థలు మాత్రం వందల శాతం ఫీజు అంటే సంవత్సరానికి కట్టే ఫీజు మూడున్నర నెలలకే కట్టమంటున్నారు. దిక్కుతోచని తల్లిదండ్రులు తప్పనిసరి పరిస్థితులలో అప్పుతెచ్చి మరీ ఫీజులు చెల్లించాల్సి వస్తుంది. ప్రభుత్వం మాత్రం జీవోలు జారీచేశాం,పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పినా దోపిడీ మాత్రం యధేచ్ఛగా కొనసాగుతూనే ఉంది. కేవలం రెండవ తరగతి విద్యా ర్థికి అది మామూలు ఒకప్రైవేట్ పాఠశాల వారు కేవలం ట్యూషన్ ఫీజుగా 21వే రూపాయలు చెల్లించమని డిమాండ్ చేస్తున్నారు. పోనీ ఆన్‌లైన్ క్లాసులైనా జరిగాయంటే రెండో తరగతి పిల్లలకు ఆన్‌లైన్ క్లాసులలో వారు ఏమి చెప్పినట్లు?పిల్లలు ఏమి విన్నట్లు? ఐదవ తరగతికి కేవలం ట్యూషన్ ఫీజుగా 30వేల రూపాయలు ఫిక్స్‌చేశారు. చెప్పేది ఆన్‌లైన్ క్లాసులే కదా, అందులో 30 శాతం సిలబస్ తగ్గించారుగా అంటే ఇష్టం ఉంటే వినండి లేకుంటే విన కండి అని గదిరింపులు. పాఠశాలల ట్యూషన్ ఫీజులు ప్రభుత్వం నెలనెల కట్టమంటే లేదు రెండు లేదా మూడు విడతల్లోనే కట్టా ల్సిందే అని విద్యార్థులను ఆన్‌లైన్ క్లాసులోనే హెచ్చరిస్తున్నారు. సమయానికి కట్టకపోతే ఆన్‌లైన్ క్లాస్ లింక్ కట్ చేస్తున్నారు. 9వ, 10వ తరగతి విద్యార్థులు మూడున్నర నెలలకే మారు మాట్లాడకుండా మొత్తం ఫీజు చెల్లించాల్సిందే. ఎవరైనా ఎందుకు అన్ని అడి గితే టీచర్లకు జీతాలు ఇవ్వడం లేదా అని తిరిగి ప్రశ్నిస్తారు. అంటే ఇస్తున్న జీతాలు 50 నుంచి 25శాతం వరకు. కానీ వసూలు చేస్తున్న ఫీజు వందశాతం. పోనీ ఇతర పాఠశాలలకు వెళ్దామంటే టీసి ఇవ్వరు. అయిన 8వ తరగతి వరకు టీసి అవసరం లేదుగా అని వేరే పాఠశాలకు వెళ్తే పాత పాఠశాలలో విద్యార్థి పేరు చైల్డ్ ఇన్ఫోలో తొలగించరు. ఆ విద్యార్థి పేరు కొత్తపాఠశాలల్లో నమోదు కావడం లేదు. చైల్డ్ ఇన్ఫోలో పేరు తొలగించాలంటే పాత పాఠశాలకు ఫీజు కట్టా ల్సిందే. ఇక కళాశాలల సంగతి చెప్పనక్కర్లేదు. ప్రైవేట్ కళాశాలలో చేరిన విద్యార్థులు పద్మవ్యూహంలో చిక్కుకున్నట్లే. ముఖ్యంగా ఇంటర్‌రెండవ సంవత్సరం విద్యార్థులు మొత్తం సంవత్సర ఫీజు కట్టాల్సివచ్చింది. కానీ ఓ మోస్తరు పెద్ద పాఠశాలలు, కళాశాలల్లో మాత్రం ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. కరోనా కాలంలో అన్ని వర్గాలకు చివరకు ప్రభుత్వాలకు సైతం ఆదాయం తగ్గి కష్టాలు, నష్టాలపాలైతే, విద్య,వైద్య సంస్థలు మాత్రం నష్టాలుకాదు సరికదా లాభాల బాటలో ప్రయాణిస్తున్నా యి. ఉపాధ్యాయులను తొలగించడం, ఉన్నవారికి జీతాలు తగ్గిం చడం, నిర్వహణ ఖర్చులు లేకపోవడంతో చరవ్యయాలు పూర్తిగా తగ్గిపోయాయి. కానీ ఫీజులు మాత్రం మొత్తం వసూలుచేస్తూ ఎడారిలో పంటలు పండించినట్లు కరోనా కాలంలో లాభాలు గడిస్తున్నారు. ఒకపక్క గత కొన్ని సంవత్సరాలుగా నిజాయితీగా పనిచేస్తూ ఆ విద్యాసంస్థనే నమ్ముకుని ఉన్న ఉపాధ్యాయులను, వర్కర్లను, డ్రైవర్లను నిర్దాక్షిణ్యంగా తొలగిస్తూ లేదా జీతాలు తగ్గిస్తూ మరోపక్క విద్యార్థుల నుంచి మొత్తం ఫీజులు వసూలు చేస్తున్నారు. మార్కెట్లో కూరగాయల బేరం వలే ఒకరికి ఒక లెక్క, మరొకరికి మరో లెక్క. ఫీజులకంటూ ప్రామాణిక విధానమే లేదు. దానికితోడు మెటీరియల్ అని వగైరా వగైరా అమ్మకాలుజరిపి ఒక పెద్ద బుక్‌స్టోర్‌నే నడిపిస్తున్నారు. ఎందుకు అని ప్రశ్నిస్తే మా మెటీరియల్‌నే చదవాలని ఒత్తిడి చేస్తున్నారు. విద్యారంగం అంటే లాభాల కోసం కాదని సమాజ సేవ కోసం అని అనేవాళ్ళ ఒకప్పుడు. కానీ ఇప్పుడు అత్యంతలాభాలు గడించేరంగంగా మార్చివేశారు. ఒకప్పుడు మనిషికి కనీస అవసరాలు కూడు, గుడ్డ, నీడ అనే వాళ్లం. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. ఇప్పుడు కనీస అవసరాలు విద్య,వైద్యం. కనీస అవసరాల వ్యాపారం మార్కెట్లో కాసులు కురిపిస్తుంది. అభివృద్ధి అంటే అందమైన రోడ్లు, పెద్దపెద్ద భవనాలు, పెద్ద పారిశ్రామిక సంస్థలు, విదేశీ పెట్టుబడులు మాత్రమే కాదనే విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించాలి. ప్రజలకు కావలసిన కనీస అవసరాలైన విద్య,వైద్యం ఉచితంగా అందించడం కాదు. నాణ్యంగా ఉండాలి. నాణ్యమైన విద్య,వైద్యమే భవిష్యత్తుపెట్టుబడి అని అందరు గ్రహిస్తే, అదే భవిష్యత్తులో నిజమైన అభివృద్ధికి బాటలు వేస్తుంది.

## ఆజాద్ కు కమలం గాలమా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 : రాహుల్ ఊరికే అనలేదు. పార్టీలో బీజేపీ కోవర్టులు ఉన్నారని కొంతకాలం క్రితం రాహుల్ గాంధీ చేసిన ప్రకటన నిజమయ్యేటట్లే కనిపిస్తుంది. ఆరు నెలల క్రితం సోనియా గాంధీకి 23 మంది కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియా గాంధీకి లేఖ రాశారు. వెంటనే పార్టీకి శాశ్వత అధ్యక్షుడిని నియమించాలని కోరారు. అంతేకాదు పార్టీ క్షేత్రస్థాయిలో బలహీనం కావడానికి గల కారణాలను కూడా వారు ఆ లేఖలో పేర్కొన్నారు. లేఖ రాసిన వారిలో సీనియర్ నేత గులాం నబీ ఆజాద్ ఒకరు. ఆ సందర్భంగా రాహుల్ గాంధీ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ వెనకఉండి కొందరిని నడిపిస్తుందని వ్యాఖ్యానించారు. ఇది సీనియర్ నేతలను ఉద్దేశించి చేసినవే. దీంతో గులాం నబీ ఆజాద్ రాహుల్ వ్యాఖ్యలను ఖండించారు. తాము బీజేపీ ట్రాప్ లో పడబోమని తెలిపారు. రాహుల్ వ్యాఖ్యల తర్వాత కూడా గులాం నబీ ఆజాద్ సీనియర్ నేతలతో సమావేశమయ్యారు. ఇటీవల సోనియా గాంధీ సీనియర్ నేతలతో చర్చించారు. పార్టీ అధ్యక్ష పదవిపై అందరి అభిప్రాయాలను తీసుకున్నారు. కానీ గులాం నబీ ఆజాద్ బీజేపీకి దగ్గరవుతున్నట్లే కనపడుతుంది. ఆ లేఖ తర్వాత కాంగ్రెస్ పార్టీ ఆజాద్ ను పక్కన పెట్టిందనే చెప్పాలి. ఆయన రాజ్యసభలో సొంత నిర్ణయాలు తీసుకోకుండా ఒక కమిటీని కూడా నియమించింది. రాహుల్ తో సహా ఎవరూ గులాం నబీ ఆజాద్ ను కలిసేందుకు ఇష్టపడని పరిస్థితి ఏర్పడింది. దీంతో గత కొంతకాలంగా గులాం నబీ ఆజాద్ పై ప్రచారం జరుగుతుంది. కాశ్మీర్ లో మారుతున్న పరిణామాల దృష్ట్యా గులాం నబీ ఆజాద్ ను పార్టీలోకి తీసుకురావాలన్నది బీజేపీ ఆలోచన. గులాం నబీ ఆజాద్ రాజ్యసభ పదవీ కాలం ఈనెల 15వ తేదీతో ముగియనుంది. ఆ తర్వాత ఆయనను తిరిగి కాంగ్రెస్ రాజ్యసభకు నామినేట్ చేస్తుందన్న నమ్మకం లేదు. బీజేపీ ఆయనకు రాజ్యసభ పదవి ఇచ్చే అవకాశాలున్నాయంటున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సయితం పదే పదే ఆజాద్ ను పొగుడుతుండటం దీనికి నిదర్శనమంటునన్నారు. కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే అయితే ఆజాద్ కు తాము రాజ్యసభ పదవి ఇస్తామని ప్రకటించారు. మొత్తం మీద రాహుల్ అనుమానిస్తున్నదే నిజమయిందన్న వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ నుంచి విన్పిస్తున్నాయి.

## 55 రూపాయిలకు చేరిన సన్న బియ్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 20, : గ్రేటర్‌లో బియ్యం ధరలు రికార్డు స్థాయికి చేరాయి. ఫైన్ క్వాలిటీ సన్నబియ్యం గత ఏడాది కిలోకు రూ. 40 నుంచి రూ. 45 పలికితే ప్రస్తుతం రూ. 48 నుంచి రూ. 55కు చేరాయి. డిమాండ్ కంటే ఎక్కువగా మార్కెట్‌కు బియ్యం నిల్వలు వస్తున్నా ధరలు మాత్రం తగ్గడంలేదు. వ్యవసాయాధారిత ఉత్పత్తులపై పన్నులు ఎత్తివేసినా పరిస్థితిలో మార్పు రావడంలేదు. వ్యాపారులు పన్నులు చెల్లించిన సమయంలో బియ్యం ధరలు తక్కువగా ఉండేవి. ప్రస్తుతం పన్నులు రద్దయినా ధరలు పెరగడంపై వినియోగదారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మిల్లర్లు, రిటైల్ వ్యాపారులు కలిసి కొనుగోలుదారుల జేబులను గుల్ల చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షణ కొరవడటంతోనే వ్యాపారులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచుతున్నారనే విమర్శలూ ఉన్నాయి. జంట నగరాల్లోని హోల్‌సేల్ మార్కెట్లలో బియ్యం ధరలకు, రిటైల్ ధరలకు పొంతన కుదరడంలేదు. గ్రేటర్ పరిధిలో దాదాపు 240 రైస్‌మిల్లర్లు ఉన్నారు. వీరి నుంచి రిటైల్ వ్యాపారులు తక్కువ ధరకే బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం మిల్లర్ ధర క్వింటాలు బియ్యానికి రూ. 3,200 నుంచి రూ. 3,600 పలుకుతున్నాయి. కానీ మార్కెట్‌కు చేరిన తర్వాత రిటైల్ వ్యాపారులదే రాజ్యంగా మారింది. ప్రస్తుతం సన్నబియ్యం ఫైన్ క్వాలిటీ క్వింటాలుకు రూ. 4,800 నుంచి రూ. 5,500 చేరింది. గ్రేటర్ పరిధిలోని దాదాపు 2,500 మంది రిటైల్ వ్యాపారులు బియ్యం ధరలను శాసిస్తున్నారు. చిన్నాచితకాకిరాణా వ్యాపారులు సైతం ఇష్టారీతిన ధరలు పెంచి అమ్ముతున్నారు. గత ఏడాది క్వింటాలు సన్న బియ్యం రూ. 4,200 నుంచి రూ. 4,500 పలకగా ప్రస్తుతం సుమారు వరకు పెంచి అమ్ముతు న్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది వరి ధాన్యం దిగుబడులు భారీగా పెరిగాయి.

## కాంగ్రెస్ మౌనమే గెలుపు అవుతోందా..?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20, : నిజమే కాంగ్రెస్ ఇలా ఉంటేనే ఎదుగుతుందేమో. ఊరికే హడావిడి చేసి ఆందోళనలు చేసినంత మాత్రాన నేతలు జేబులు ఖాళీ అవ్వడం తప్ప పెద్దగా ప్రయోజనం ఉండదు. కొన్నాళ్ళు మౌనంగా ఉండి మీడియా సమావేశాల ద్వారా తమ అభిప్రాయాలను చెప్పడమే బెటరన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. దేశ వ్యాప్తంగా ఇప్పుడు మోదీ ప్రభుత్వంపై కొంత వ్యతిరేకత వ్యక్తమవుతుంది. దానిని ఉద్యమాలు, ఆందోళనలతో ప్రజల్లోకి తీసుకెళ్లడం కంటే ప్రజలనే కష్టాలను భరింప చేయడమే మేలన్న నిర్ణయానికి కాంగ్రెస్ వచ్చినట్లుంది. నిజానికి 2014 ఎన్నికల తర్వాత కాంగ్రెస్ మోదీ ప్రభుత్వంపైన, ఆయన తీసుకున్న నిర్ణయాలపై ప్రజా ఉద్యమాలను నిర్వహించింది. అయితే అన్ని పోరాటాలు చేసినా చివరకు ప్రజలు మరోసారి మోడీకి పట్టంకట్టారు. నోట్ల రద్దు దగ్గర నుంచి జీఎస్టీ వరకూ కాంగ్రెస్ దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించింది. కానీ ఫలితం లేదు. ప్రజలు మరోసారి మోదీ పక్షాన నిలిచారు. జీఎస్టీ వల్ల భవిష్యత్ లో భారం తగ్గుతుందని అభిప్రాయ పడ్డారు. కానీ ఇప్పుడిప్పుడే జనాలకు జీఎస్టీ భారం తెలిసి వస్తుంది. గతంలో ఉన్న పన్నుల కంటే మధ్యతరగతి ప్రజలు ఎక్కువ పన్నును చెల్లించాల్సి వస్తుంది. పేరుకు జీఎస్టీ అని ముందుగా తేలిగ్గా తీసుకున్న ఏ వస్తువు కొన్నా జీఎస్టీ భారాన్ని చూసి పెదవి విరుస్తున్నారు. నాడు కాంగ్రెస్ ఎంత పోరాటం చేసినా ప్రజల నుంచి పెద్దగా వారికి మద్దతు లభించలేదు. ఇక నిత్యం పెట్రోలు, డీజిల్ ధరలు పెరుగుతున్నాయి. దీనివల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. అయితే పెట్రోలు, డీజిల్ ఉత్పత్తుల ధరలపైన కూడా కాంగ్రెస్ ఎటువంటి ఆందోళనలను నిర్వహించడం లేదు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నా ప్రజల పక్షాన కాంగ్రెస్ నిలబడే ప్రయత్నం చేయలేదు. దీనికి కారణం ప్రజలకు ప్రభుత్వం పెట్టిన భారాన్ని అనుభవించి చేసిన తప్పు తెలుసుకోవాలనుకోవడమే. అందుకే మరి కొంతకాలం ఇలాగే ఉంటే ప్రజల నుంచే వ్యతిరేకత వస్తుందని, ప్రస్తుత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే బాగుందని ప్రజల్లో భావన ఏర్పడే వరకూ ఇదే మెయిన్ టెయిన్ చేయాలని కాంగ్రెస్ నిర్ణయం గా ఉంది. ఒకరకంగా మంచిదేమో. నొప్పి తెలిస్తే గాని జనాల్లో కూడా మార్పు రాదుగా.

## పులుల కోసం రెండు గ్రామాలు తరలింపు



అదిలాబాద్, ఫిబ్రవరి 20, : తెలంగాణలో వరుసగా చిరుతల సంచారం కలకలం రేగుతోంది. తాజాగా కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలో చిరుత సంచారం ఇప్పుడు సంచలనంగా మారింది. గత రెండు నెలలుగా పలు గ్రామాల్లో చిరుత సంచరిస్తున్నట్టు గుర్తించారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. వ్యక్తి పద్మాజివాడి క్రాస్ రోడ్ నుంచి గాంధారికి వెళుతుండగా ఆయన కారుకు చిరుత అడ్డం వచ్చినట్టు తెలుస్తోంది. అలాగె చిరుతను ప్రత్యక్షంగా చుసి భయాందోళనకు గురై కారు పక్కనుంచి బైక్ మీద పోతంగల్ కు చెందిన మరొ వ్యక్తి వెళ్లినట్టు గుర్తించారు. అదే కాక మహబూబ్ నగర్ దేవరకద్ర మండలం వెంకటాయపల్లి శివార్లలో చిరుత కలకలం రేగింది. వ్యవసాయ పొలం వద్ద వెంకటయ్య అనే రైతుకు చెందిన ఆవు దూడ పై కూడా చిరుత దాడి చేసి చంపినట్టు తెలుస్తోంది. కవ్వాల్ టైగర్ రిజర్వ్ (కేటీఆర్) నుంచి నిర్వాసితుల తరలింపు ముందుకు సాగడం లేదు. పులులు సంచరించే అభయారణ్యంలోని ప్రధాన అటవీ ప్రాంతం (కోర్ ఏరియా)లోని గ్రామాల నుంచి స్థానికులను కదిలించే ప్రక్రియ విఘ్నాలను ఎదుర్కొంటోంది. అక్కడినుంచి ఇరవై గ్రామాలను తరలించాలని తొలుత నిర్ణయించారు. దీనిపై మెజారిటీ గ్రామాల వారు వ్యతిరేకించారు. ఆ తర్వాత పూర్తిగా అడవిలోనే ఉన్న నిర్మల్ జిల్లా కడెం మండలం ఉడుంపూర్ పంచాయతీ పరిధిలోని మైసంపేట, రాంపూర్ గ్రామాలను తరలించేందుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికచేసి, ఆ ప్రక్రియను ప్రారంభించారు. అటవీశాఖ అధికారుల కృషి ఫలితంగా రెండు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి, ఊళ్లు ఖాళీ చేయడానికి అనుకూలంగా తీర్మానాలు చేశారు. కేంద్ర ప్రభుత్వ 'ప్రాజెక్టు టైగర్' పథకంలో భాగంగా 'కేటీఆర్'లోని పై రెండు గ్రామాల్లోని 142 కుటుంబాల తరలింపునకు మొత్తం రూ. 14.20 కోట్లు వ్యయం కానుంది. ఇందులో కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40శాతం భరిస్తుంది. ఈనేపథ్యంలో 2018 అక్టోబర్ 22న కేంద్ర అటవీశాఖ తన వంతుగా రూ. 8.52 కోట్లు విడుదల చేసింది. అప్పటి నుంచి ఈ ప్రాజెక్టను ముందుకు తీసుకెళ్లడంలో అటవీశాఖ ఉన్నతాధికారులు నిరాసక్తతను ప్రదర్శించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకునే విషయంలోనూ చొరవ చూపకపోవడంతో ఎలాంటి పురోగతి లేకుండా నిలిచిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతేడాది ఫిబ్రవరి 21న జరిగిన అటవీ శాఖ సమావేశంలోనే నిర్మల్ జిల్లాలోని మైసంపేట, రాంపూర్ గ్రామస్తులను తరలించేందు కు 112 హెక్టార్ల అటవీభూమిని డీనోటిఫై చేసే ప్రతిపాదనలకు కూడా ఆమోదం తెలిపారు. అది పురోగతి లేకపోవడంతో మళ్లీ తాజాగా ఈనెల ఒకటిన జరిగిన రాష్ట్ర వన్యప్రాణిబోర్డు సమావేశంలోనూ డీనోటిఫై ప్రతిపాదనపై మరోసారి ఆమోదముద్ర వేయాల్సిన స్థితి ఏర్పడింది. పునరావాసం కల్పిస్తే వెళ్లిపోయేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసినా తమను తరలించడం లేదని ఆ గ్రామాల్లోని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అదీగాకుండా ఇటీవల నిర్మ ల్ జిల్లా కలెక్టర్ ప్రశాంతి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో ఈనెల 3న కొత్త కలెక్టర్‌గా ముషారఫ్ అలీ ఫారూఖి వచ్చారు. జిల్లా అధికార యంత్రాంగంలో వచ్చిన మార్పు కూడా తరలింపుపై ప్రభావం పడనుంది. ఈ గ్రామాల పునరావాసం కోసం...అధికారులు రెండు ఆప్షన్లు ఇచ్చారు. ఒక్కో కుటుంబానికి రూ. 10లక్షల వంతున ఒకేసారి నగదు అందజేయడం మొదటిదికాగా, విడిగా పునరావాస గ్రామాన్ని ఏర్పాటు చేసి, ఇళ్లు, భూములు ఇచ్చి, ఇతర సౌకర్యాలను కల్పించి ఇవ్వాలనేది రెండో ప్రతిపాదన, వీటిలో 48కుటుంబాలు మొదటి ఆప్షన్‌ను, 94కుటుంబాలు రెండో ఆప్షన్‌ను ఎంపికచేసుకున్నాయి. దట్టమైన అటవీ ప్రాంతాల్లో ఉండడంతో ఈ గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేకపోగా, ఉపాధి ఆవకాశాలు లేకపోవడంతో పలువురు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. స్థానికంగా ఉండేవారు వెదురు తడకల అల్లికతో జీవనోపాధిని పొందే ప్రయత్నం చేస్తున్నారు. వ్యవసాయ భూములున్నా సాగునీటికి ఇబ్బందిగానే ఉంది. ఈ కారణాలతో వారు మైదాన ప్రాంతానికి వెళ్లేందుకు స్వచ్ఛందంగానే ముందుకు వచ్చారు.



## డిస్ట్రిబ్యూటర్లకు భయపడి ఓటీటీ విడుదలకు వెళ్తున్న స్టార్ హీరో సినిమా..?

కోలీవుడ్ హీరో ధనుష్ – డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజ్ కాంబినేషన్ లో రూపొందిన సినిమాన్‘జగమే తంతిరమ్’. వై నాట్ స్టూడియోస్ బ్యానర్ పై ఎస్. శశికాంత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇది ధనుష్ కెరీర్ లో 40వ సినిమా. తెలుగులో “జగమే తంత్రం” అనే టైటిల్ తో రాబోతోంది. ధనుష్ రెండు డిఫరెంట్ గెటప్స్ లో కనిపిస్తున్న ఈ చిత్రంలో ఐశ్వర్యా లక్ష్మీ హీరోయిన్ గా నటించింది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుని చాలా రోజులవుతున్నా మేకర్స్ ఇంతవరకు రిలీజ్ డేట్ మాత్రం ప్రకటించలేదు. ఆ మధ్య ఈ సినిమాని ఓటీటీ వేదికగా రిలీజ్ చేస్తున్నారంటూ ప్రచారం జరగగా చిత్ర బృందం



దానిని ఖండించింది. అయితే తాజాగా ఫిలిం సర్కిల్స్ లో వినిపిస్తున్న టాక్ ప్రకారం ధనుష్ సినిమా డైరెక్ట్ ఓటిటి పద్ధతిలో రిలీజ్ కి రెడీ అయిందని తెలుస్తోంది. “జగమే తంత్రం” చిత్రాన్ని ప్రముఖ ఓటీటీ ఫ్లాట్ ఫార్మ్ నెట్ ఫ్లిక్స్ లో విడుదల చేయనున్నారట. నిజానికి ఇప్పుడు సినిమా థియేటర్లు తెరుచుకొని ఎప్పటిలాగే సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ధనుష్ సినిమాని కూడా థియేట్రికల్ రిలీజ్ చేద్దామని మేకర్స్ చాలా రోజులుగా ప్రయత్నం చేశారు. అయితే ఇప్పటికే కొన్ని ఓటీటీ రిలీజులు చేసిన డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు మీద తమిళ డిస్ట్రీబ్యూటర్స్ వ్యతిరేకత వ్యక్తం చేస్తుండటంతో ‘జగమే తంత్రం’ సినిమాకి చాలా తక్కువ రేట్లుకి బిజినెస్ జరిగిందట. దీంతో నెట్ ఫ్లిక్స్ వారు డైరెక్ట్ ఓటిటి విడుదలకి మంచి ఆఫర్ ఇవ్వడంతో వారి ఫ్లాట్ ఫామ్ లోనే సినిమాను విడుదల చేసేందుకు నిర్ణయించుకున్నట్లుగా కోలీవుడ్ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఇప్పటికే విడుదలైన లిరికల్ సాంగ్స్ తో బజ్ క్రియేట్ చేసుకున్న ధనుష్ సినిమా విడుదలపై త్వరలోనే అధికారిక ప్రకటన ఇస్తారేమో చూడాలి.

## నాని బర్త్ డే ప్లాన్స్ ఏంటో తెలుసా?



యంగ్ హీరో నాని హీరోగా నటించిన టక్ జగదీష్ విడుదలకు సిద్ధంగా ఉంది. మరో వైపు శ్యామ్ సింగ రాయ్ మరియు అంటే సుందరానికి సినిమాలు సెట్స్ పై ఉన్నాయి. భారీ ఎత్తున అంచనాలున్న ఈ మూడు సినిమాలు కూడా బ్యాక్ టు బ్యాక్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. నాని పుట్టిన రోజు ఈనెల 24. ఆ సందర్భంగా మూడు సినిమాలకు సంబంధించిన అప్ డేట్స్ వస్తాయని ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. శివ నిర్వాన దర్శకత్వంలో రూపొందిన ‘టక్ జగదీష్’ సినిమా టీజర్ ను విడుదల చేయబోతున్నారు. నాని శివ నిర్వాన ల కాంబోలో వచ్చిన సినిమా నిన్ను కోరి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. అందుకే టక్ జగదీష్ టీజర్ కోసం ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ట్యాక్సీ వాలా సినిమాతో విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న రాహుల్ సంకీర్త్యన్ దర్శకత్వంలో రూపొందుతున్న నాని శ్యామ్ సింగరాయ్ సినిమా నుండి ఫస్ట్ లుక్ ను విడుదల చేయబోతు న్నారు. పుట్టిన రోజు సందర్భంగా శ్యామ్ సింగరాయ్ ఫస్ట్ లుక్ ను విడుదల చేయబోతున్న నేపథ్యంలో నాని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక నాని చేస్తున్న మరో సినిమా అంటే సుందరానికి టీం కూడా ఒక కీలక అప్ డేట్ ఇవ్వబోతున్నట్లుగా తెలుస్తోంది. షూటింగ్ ఇంకా ప్రారంభం కాకపోవడం వల్ల టీజర్ కాని ఫస్ట్ లుక్ కాని సాధ్యం కాకపోవచ్చు. మైత్రి మూవీ మేకర్స్ ఖచ్చితంగా అప్ డేట్ అయితే ఇస్తూ ఉంటారు. కనుక అంటే సుందరానికి సినిమా అప్ డేట్ కూడా నాని బర్త్ డే కు ఉండే అవకాశం ఉందంటున్నారు. మొత్తానికి మూడు సినిమాల విశేషాలతో నాని పుట్టిన రోజు ప్లానింగ్ చేశారని సమాచారం.


## నెగిటివ్ రోల్స్ చేసే ఏకైక హీరోయిన్..!

హీరోయిన్ అంటే కేవలం గ్లామర్ షో చేయడమే కాదు.. ఎలాంటి రోల్స్ చేయడానికైనా రెడీగా ఉండాలని ప్రూవ్ చేస్తోంది వరలక్ష్మి శరత్ కుమార్. ఒకప్పటి హీరోయిన్స్ తరహాలో నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో కూడా నటించడానికి వరు సిద్ధపడుతోంది. ‘పందెం కోడి 2’ ‘తెనాలి రామకృష్ణ’ సినిమాలలో లేడీ విలన్ గా నటించి అందరిని ఆశ్చర్యపరిచింది. ఇటీవల వచ్చిన ‘క్రాక్’ సినిమాలో వరలక్ష్మి ‘జయమ్మ’గా కనిపించిన మెయిన్ విలన్ ని మించి క్రేజ్ దక్కించుకుంది. ఇక నిన్న విడుదలైన ‘నాంది’ సినిమాలో ఈ బ్యూటీకి హీరో రేంజ్ క్యారెక్టర్ ఇచ్చేశారని కామెంట్స్ వస్తున్నాయి. ఈ విధంగా వరలక్ష్మీ శరత్ కుమార్ తెలుగులో ఫుల్ క్రేజ్ తెచ్చుకుంటోంది. అయితే ఈ బ్యూటీని అటు నెగిటివ్ రోల్స్ లో ఇటు పాజిటివ్ రోల్స్ లోనూ ఆడియెన్స్ రిసీవ్ చేసుకుంటుండటం గమనార్హం. ఈ నేపథ్యంలో వరలక్ష్మీ కి కొరటాల శివ – అల్లు అర్జున్ కాంబినేషన్ లో తెరకెక్కనున్న మూవీలో ఓ కీలక పాత్ర ఆఫర్ చేసినట్లుగా సమాచారం. అలానే అఖిల్ అక్కినేని – సురేందర్ రెడ్డి కాంబోలో వచ్చే మూవీలో కూడా ఈ బ్యూటీకి ఆఫర్ వచ్చిందని టాక్. ఏదేమైనా ప్రస్తుతం సౌత్ లో నెగిటివ్ రోల్ చేసే ఏకైక హీరోయిన్ గా వరలక్ష్మీ పేరు తెచ్చుకుంది. అయితే ఈ బ్యూటీకి పోటీగా రెజీనా కసంద్ర కూడా రింగ్ లోకి వచ్చింది. కాకపోతే రెజీనా పూర్తిగా తన కెరీర్ ని నెగిటివ్ ట్రాక్ లోకి తీసుకువెళ్లిపోవడంతో అమ్మడు వరలక్ష్మికి పోటీయే కాదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.



## ఈ ఆంటీని తెలుగు డైరెక్టర్లు పట్టించుకోవచ్చుగా?

హృతిక్ రోషన్ సరసన కహోనా ప్యార్ హై లాంటి బ్లాక్ బస్టర్ మూవీలో నటించింది అమీషా పటేల్. బెస్ట్ డెబ్యూ నాయికగా ఫిలింఫేర్ లు ఇతర క్రేజీ అవార్డులు అందుకుంది. ఆ తర్వాత ఐదారేళ్ల పాటు అమీషా హవాకు ఎదురే లేకుండా పోయింది. టాలీవుడ్ లో పవన్ కల్యాణ్ సరసన బద్రి చిత్రంలో నటించి మెప్పించింది. అటుపైనా మహేష్ సహా వరుసగా పలువురు అగ్ర తెలుగు హీరోల సరసనా అమీషా నటించింది. కానీ ఎందుకనో నిలదొక్కుకోలేక పోయింది. ఎక్కువ కాలం అమీషా పప్పులు ఉడకలేదు. అప్పట్లోనే బాలీవుడ్ లో రేస్ సీక్వెల్ మూవీలోనూ అమీషా అందాల ఆరబోసింది. అటుపై ఐటెమ్ నంబర్ల కోసం .. అవకాశాల కోసం చాలానే వేచి చూడాల్సొచ్చింది. ఇటీవల ఏజ్ బార్ ఆంటీలా అయిపోవడంతో అస్సలు ఎవరూ పట్టించుకుంటున్నట్టే లేదు. అటు బాలీవుడ్ ఇటు టాలీవుడ్ ఎక్కడా అమీషాకి సరైన ఆఫర్లు లేవు.



ఆ క్రమంలోనే వేడెక్కించే ఫోటోషూట్లతో ఇన్ స్టా మాధ్యమంగా చెలరేగిపోతోంది. ఆ క్రమంలోనే నాలుగు పరభాషా చిత్రాల్లో అవకాశాలు అందుకుంది. దేశీ మ్యాజిక్ – ది గ్రేట్ ఇండియన్ కేసినో.. తౌబా తేరా జల్వా.. ఫౌజీ వంటి చిత్రాల్లో కీలక పాత్రలు పోషిస్తోంది. ఇక తెలుగు దర్శకనిర్మాతలు కాస్త ఆంటీ గారిని పట్టించుకుని అవకాశాలిస్తారనే ఆశిస్తోందట. నదియా– ఇంద్రజ– రోహిణి వంటి సీనియర్లకు ఆఫర్లు ఇచ్చిన తెలుగు చిత్ర పరిశ్రమలో అమీషాకి రెండో ఇన్నింగ్స్ ఉంటుందేమో చూడాలి.

## రకుల్ ను చూసి షాక్ అయ్యాను.. మా ఆవిడ పసిగట్టిందిః నితిన్

యంగ్ హీరో నితిన్ ఇప్పుడు మాంచి జోరు మీదున్నాడు. అటు వరుస సినిమాలు చేస్తూ దూసుకెళుతున్న నితిన్.. ఇటు ఫ్యామిలీ మ్యాన్ గా కొత్త జీవితాన్ని ఎంజాయ్ చేస్తున్నాడు. ఇటీవలే తన ప్రియురాలు కందుకూరి షాలిని మెడలో తాళికట్టి ఓ ఇంటివాడయ్యాడు. అయితే.. పెళ్లి తర్వాత పెద్దగా గ్యాప్ తీసుకోకుండానే సెట్స్ లో అడుగు పెట్టాడీ హీరో. నితిన్ అప్ కమింగ్ మూవీ ‘చెక్’. ఈ చిత్రం ఫిబ్రవరి 26న రిలీజ్ కు సిద్ధమవుతోంది. దీంతో ప్రమోషన్స్ లో బిజీగా ఉన్నాడు. ఈ క్రమంలో షూటింగ్ విశేషాలు కూడా మీడియాతో పంచుకుంటున్నాడు. తన కెరీర్లోనే ‘చెక్’ ఓ విభిన్న కథా చిత్రమని



చెప్పాడు నితిన్. ఉరిశిక్ష పడ్డ ఓ ఖైదీ తన ‘చెస్’ గేమ్ టాలెంట్తో తన లక్ష్యాన్ని ఎలా చేరుకోగలిగాడు అనే ఆసక్తికర పాయింట్ తో ఈ చిత్రం తెరకెక్కిందని తెలిపారు. దాదాపు 80 శాతం సినిమా జైలులోనే ఉంటుందని చెప్పాడు నితిన్. ఈ సినిమాలో తన క్యారెక్టర్ కోసం ఎంతో వర్కవుట్ చేశానని మానసికంగా సిద్ధమయ్యానని తెలిపారు. సినిమాలో పూర్తిగా లీనమవడంతో ప్రతిరోజూ షూట్ అయిపోయాక అవే ఆలోచనలతో డల్ గా ఉండేవాడినని చెప్పుకొచ్చాడు నితిన్. రోజూ అలాగే కనిపించడంతో తన సతీమణి షాలినికి డౌట్ వచ్చేసిందన్నాడు నితిన్. ఎందుకు అలా ఉంటున్నవాని అడిగేదని చెప్పాడు. ఇక హీరోయిన్ రకుల్ ప్రీత్ గురించి కూడా చెప్పాడు నితిన్. రకుల్ ఓ కమర్షియల్ హీరోయిన్ అయిన్. అయినప్పటికీ.. పాటలు రొమాన్స్ కి స్కోప్ లేని ఈ సినిమాను వెంటనే ఓకే చేయడం చూసి షాకయ్యానని నితిన్ చెప్పుకొచ్చాడు. చంద్రశేఖర్ యేలేటి దర్శకత్వంలో భవ్య క్రియేషన్స్ బ్యానర్పై ఈ సినిమా తెరకెక్కు తోంది. చిత్రంలో నితిన్ సరసన రకుల్ ప్రీత్ సింగ్ తోపాటు ప్రియా ప్రకాశ్ వారియర్ హీరోయిన్లుగా నటించారు. కల్యాణి మాలిక్ సంగీతం అందించారు.


దేశంలో ఏ సంస్థ కూడా ఇవ్వని అవకాశం మీ కోసం

SNEHA MACS Ltd.
Ph : 040-23233989
PAY BACK TO SOCIETY SNEHA CLUB
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
SNEHA MACS
Regd. No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017

SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 20 YEARS CELEBRATIONS

స్నేహ పెన్షన్ స్కీమ్ లో
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

01 జనవరి 2021 నుండి
7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి
డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును.

సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55,000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు
చదువుకు, పెళ్ళి కోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥కే రెట్టింపు (Double)

డాక్టర్ కె. శివ భాగ్యారావు IRS, VRS
ఛైర్మెన్

ఎస్. రామకృష్ణ
మాక్స్ ప్రెసిడెంట్
9133312134

రండీ...! త్వర పడండీ...!


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989